## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| చాలని నేను- | కంచర్ల ప్రభుదాసు, నెల్లూరు | 4 |
| నిత్యజీవజలము | నిత్యజీవజలము మాసపత్రిక సౌజన్యంతో | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| మహాయజ్ఞము | రెవ.డా॥బి.శాంసన్, చెన్నై | |
| | రెవ.డా॥పి.జె.పంచరత్నం, నంద్యాల | 10 |
| అత్యంత ప్రియమైన అమ్మ | శ్రీమతి బి.విమలారెడ్డి, హైదరాబాద్ | 12 |
| మదర్ తెరీసా | శ్రీయడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| జనవరి నెల ప్రశ్న | హన్నాకృప డెస్క్ | 18 |
| ఇది పరిశుద్ధాత్మయేనా? | శ్రీ డేవిడ్ మింగ్స్, బైబిల్ ఉపదేశిని, చెన్నై | 19 |
| ఆ బూతు సినిమాయే | డా॥పి.సతీష్‌కుమార్, హైదరాబాద్ | 20 |
| దేవుని ఘనపరచుట | శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్ | 21 |
| The Care of the... | Smt. Kamalamma, Pulivendula | 23 |
| సాక్ష్యము | పాస్టర్ రెబ్బా ప్రసాదరావు, రేపల్లె | 25 |
| సాక్ష్యము | వైస్‌ఛాన్సలర్ మద్దెల ఏబెలు, చెన్నై | 26 |
| సువార్తలలోని యేసు కథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**చిరునామా :**

**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్

**హన్నాకృప**

పోస్ట్‌బాక్స్ - 51, 54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట,

6వ లైను, ఒంగోలు- 1.


# హన్నాకృప

## ఆధ్యాత్మిక మాస పత్రిక


# HANNA KRUPA

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 7** **సంచిక : 8**


**ప్రభువగు యెహోవాయే నాకు బలము**


Founder :

**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :

**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Cell : 9908822365

Hon. Editor :

**A.N.R. Zakkam**

D.G.M., SOMA Enterprises, Rajasthan

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital Pulivendula

**Rev. Dr. K. Joseph**

Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur



**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**

**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు**

**సెల్ : 9866716506**

సంపాదకీయం



# నా కుటుంబము

కుటుంబము విషయములో దేవుని ఆజ్ఞలు-యేసుప్రభువు యొక్క సంకల్పము మన మందరము తెలిసి కొనవలసిన వారమై యున్నాము. ద్వితీ. 11:19-21 చదివితే "నీవు నీ యింట కూర్చుండునప్పుడు, త్రోవను నడుచునప్పుడు, పండుకొనునప్పుడు లేచునప్పుడు వాటిని గూర్చి (దేవుని వాక్యమును) మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి నీ యింటి ద్వారబంధముల మీదను, నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను. ఆలాగు చేసిన యెడల యెహోవా మీ పితరుల కిచ్చెదనని ప్రమాణము చేసిన దేశమున మీ దినములును మీ సంతతివారి దినములను భూమికి పైగా ఆకాశము నిలుచునంత కాలము విస్తరించును".

కూర్చుండునప్పుడు లేచునప్పుడు మాట్లాడుట, ద్వార బంధముల మీదను, గవునుల మీద వ్రాసి చదువుతుంటే భూమికి పైగా ఆకాశము, ఆకాశము క్రింద భూమి, భూమి అంటే మన ఇల్లు, ఆకాశము అంటే దేవుని సన్నిధి. భూమి మీద మన ఇంట్లో మన ఇంట్లోకి మనం తీసుకొని వస్తాము.

ఇది దేవుని వలనైన వాగ్దానము. ఈ కుటుంబము విషయములో దేవుని వాగ్దానము భార్యా, భర్త, బిడ్డలు దేవుని ఆజ్ఞలు ఆచరిస్తే పరలోకమును భూమి మీద వున్న మన ఇంట్లో అనుభవిస్తాము. మన ఇల్లు భూమి మీద 'పరలోకపు కాలనీ' అవుతుంది. అయితే దేవుని చిత్తము మన ఇంట్లో నేరవేర్చబడుటకు చాలా వ్యత్యాసం కనబడుతుంది. మానవులకైన దేవుని ప్రతి దీవెనకు ముందుగా కొన్ని కట్టడలను కుటుంబమునకైన కొన్ని విధులను నెరవేర్చవలసి వున్నది.

ఈ లోకంలో ప్రతి కుటుంబమునకు కొంత డబ్బు, కొంత పలుకుబడి, గొప్ప స్థితి కావాలని కోరుకుంటారు. కష్టపడి సంపాదిస్తారు. పెద్ద ఇంజనీరు అయినా, డాక్టరు అయినా గొప్ప కార్యాలు చేసి కుటుంబమునకు పేరు ప్రతిష్టలు తేవచ్చును. కానీ తన ఇంట్లోకి పరలోకమును తేవాలనే ఆలోచన కూడా లేకుండా ఉండవచ్చును.

పెద్ద పెద్ద స్వస్థత కూడికలు పెద్ద పేరు ప్రఖ్యాతులు సంపాదించవచ్చును. కాని తన కుటుంబములో పరలోక రాజ్యము లేకుండా ఉండవచ్చును. పరలోక రాజ్యము మన కుటుంబములోనికి రానిదే అక్కడ నెమ్మది, విశ్రాంతి వుండదు. ఇందుకు బాధ్యత భార్యాభర్తలు ఇద్దరు సమానంగా తీసుకోవలసి వుంది. దీనిలో పిల్లల ప్రమేయము ఏమీ లేదు. ఎందుకంటే మన ఇంట్లో పెరిగిన బిడ్డలు కేవలం మనం పెంచిన విధంగా పెరుగుతారు.

ఆదామును దేవుడు సృజించినప్పుడు హవ్వ అసలు లోకములో సృజించబడలేదు. హవ్వను దేవుడు చేసినప్పుడు ఆదాము గాఢనిద్రలో వున్నాడు. ఇద్దరు ఒకరినొకరు తెలిసి కొనవలసినవారైయున్నారు. ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసికొన ప్రయత్నం చేసుకొనేటప్పుడు దేవుని వాక్యము మధ్యలో పెట్టుకున్నట్లయితే సమస్య వుండదు. మన ఇంట్లో పడకగది నుండి ప్రతి మూల ఎక్కడ చూసినా మనం బట్టలు పెట్టుకునే బీరువా, దానిలో వున్న బట్టలు కూడా దేవుని రాజ్యమును మన ఇంట్లోకి తెచ్చేవిగా గాని, పోగొట్టుకునేవిగా గాని వుంటాయి.

భార్యాభర్తలు తమ ఇంట్లోకి పరలోకమును తీసికొని వచ్చియుంటే, ఆ భార్యాభర్తలు ఇరుగు పొరుగున వున్న కుటుంబాలకు కూడా ఈ విషయంలో సహాయపడగలరు. ప్రభువులో నివశించే భార్యాభర్తలు పొరుగింటి వారితో ఎన్నడూ వైరము కలిగియుండరు. వైరము వచ్చేటట్లయితే సిలువనే మోస్తారు కాని తమ గొంతు వీధిలో వినబడనీయరు. తమ కుమారులను, కుమార్తెలను ఆత్మీయ జీవితము కొరకు యూత్ రిట్రీట్‌లకు పంపించే వారు ఎక్కువ మంది తల్లిదండ్రుల కుటుంబములో పరలోకరాజ్యపు కాలనీగానే వుంటుంది. తప్పిపోయిన బిడ్డల కొరకు రెండవసారి క్రీస్తులో ప్రసవ వేదన పొందుతారు.

తమ బిడ్డలు ఉన్నత చదువులు చదవాలని, గొప్ప స్థితిలో వుండాలని పిల్లల కొరకు వెచ్చించే ధనములో, శ్రద్ధలో ఒక పాతిక భాగమైనా బిడ్డల ఆధ్యాత్మిక జీవితము కొరకు వెచ్చిస్తే నేటి క్రైస్తవ సమాజం మరోలాగా వుంటుంది. క్లాసు పుస్తకాలు కొనడానికి వేలు వేలు ఖర్చుచేసే తల్లిదండ్రులు చాలామంది కుటుంబములోని ప్రతి బిడ్డకు ఒక ఖరీదైన బైబిలు కొనవచ్చును. ఇంటికి వచ్చే క్రైస్తవ ఆధ్యాత్మిక పత్రికలను చదవమని ప్రోత్సహించవచ్చును. పూర్వం జీవించిన భక్తుల జీవిత చరిత్రలను బిడ్డలతో చదివించాలి.

సాక్ష్యము

# చాలని నేను - చాలిన నా ప్రభువు

1

**రెవ. కంచర్ల ప్రభుదాసు**

చాలిన నా ప్రభువైన యేసుక్రీస్తుకు నేనెంతో కృతజ్ఞత స్తుతులు చెల్లిస్తున్నాను. 40 వసంతాలు నన్ను సువార్త పొలములో ఫలింప చేసిన శ్రీ యేసుకు మరి మరి వందనాలు. ఒకసారి గత స్మృతులను కొన్నింటిని సాక్ష్యాలను సుమాలుగా ఆ ప్రభుయేసుని పాదాలపై ప్రోక్షించుచున్నాను.

మా తండ్రిగారైన కంచర్ల లూకయ్యగారు రెండవ ప్రపంచ యుద్ధకాలములో హవల్దారుగా వుండి దేశ సంరక్షణ సేవను ముగించి, పోలీసు ఉద్యోగములో చేరినారు. మా తల్లిగారు వీరబ్రహ్మంగారి భక్తుడైన బండారు రామారావుగారి కుమార్తె. వారి వంశములలో నేటికిని అనేకులు ఇంకను వీరబ్రహ్మంగారి భక్తులుగానే వున్నారు. నాకు ఇద్దరు అక్కలు శ్రీమతి గంట రాజమ్మగారు, శ్రీమతి గంగవరపు జీవకళగారు వీరి తరువాత మా తల్లికి ఆరుగురు మగ సంతానము జన్మించి బాల్యము నందే మరణించారు.

మా తల్లిగారు ఎంతగానో ప్రభువైన యేసుక్రీస్తును ఎరిగి ప్రార్థించి, మగ సంతానము కొరకై కనిపెట్టి వున్న సమయంలో నేను గర్భములో పడినపుడే, కడుపులో ఏ సంతానము వున్నది ఆమె ఎరుగకపోయిన, దేవుడు ఖచ్చితంగా మగబిడ్డను ఇస్తాడు అనే నమ్మకంతో బిడ్డ పుట్టక మునుపే 'ప్రభుదాసు' అనే పేరునే నాకు నామకరణం చేసి ప్రభువు సేవకు నన్ను సమర్పించి నారు. కాని నేను మాత్రము చిన్నతనములో కనిగిరిలో హైస్కూల్ విద్య ప్రారంభించిన దినములలో నుండి చిరు ప్రాయములోనే, తెలుగు సాహిత్యముపై మమకారము పెంచుకొని గేయాలు, కమ్యూనిస్టు సాహిత్యం వ్రాయడం ప్రారంభించి ప్రభువు సన్నిధికి దూరంగా వుంటిని పదవ తరగతి చదువుతున్న వయస్సులోనే డైలీ పత్రికలో ఉరుముకి - ఈ మెరుపులు అనే కథను వ్రాసి ప్రథమ బహుమతిని పొందినాను. తరువాత నా పదిహేను సంవత్సరముల వయస్సులో అనుకోని ఒక దివ్యమైన సంఘటన జరిగింది. కనిగిరి దగ్గర కోయలంపాడు అనే గ్రామములో మూడు దినముల కూటములు జరుగుచుండగా మా తల్లిగారి కోరిక మీదట ప్రతిదినము సాయంత్రం మా తల్లిగారికి తోడుగా వెళ్ళి తీసుకుని వచ్చుచుంటిని. ఆ సమయంలో ఆదివారము ఆఖరి దినము మా తల్లిగారిని కూటముల వద్ద వదలి నేను సినిమాకు వెళ్ళి మరలా తల్లిని తీసుకొని వెళ్ళుటకు అక్కడికి వచ్చితిని. అప్పుడు నాలో నాకు తెలియని ఆందోళన, ఆసక్తి నాలో చెలరేగి నా కన్నులు ఎత్తి మీటింగు బోధించుచున్న ఆ దైవజనుడైన సాధు యోసేపు వైపు చూచితిని. అప్పుడు అతను చెప్తున్న 1యోహాను 1వ అధ్యాయములోని సందేశము వినుచుండగ నా హృదయము ఉప్పొంగి నా కన్నులు చెమ్మ గిల్లుతు నా కాళ్ళు మోకరిల్లి ప్రభువైన యేసు వశమైనతిని. ఆనాటి నుండి నాలో ఎన్నో మార్పులు నన్ను ప్రేమతో శిక్షించి గట్టి బంక మట్టినైన నన్ను తొలచి, మలచి నలభై వసంతాలు తన పాత్రగ వుంచుచున్నందుకు వందనములు చెల్లించు చున్నాను.

ఆ చిన్నప్రాయములోనే నేను రామాయపట్నంలో సెమినెరి ఉందని తెలిసి ఒంటరిగా వెళ్ళాను. అక్కడ ప్రెసిడెంట్ బంగళాలో డా॥ బ్లాంచెర్డ్ దొరగారిని కలిశాను. ఆయన నన్ను చూసి ఎత్తుకుని దించి సన్నగా ఉండుట వలన చిన్నవానిగా తలచి, ఈ సెమినరిలో ఇప్పటివరకు ఇంత చిన్నవారు ఎవరూ లేరు కనుక నీవు వెళ్ళి చదువు పూర్తి చేసుకుని రమ్మని చెప్పి, చీకటి పడుతున్నందున మెస్ మేనేజర్ 'రూఫస్'గారిని పిలిచి రాత్రి పిల్లవానిని నీ వద్ద ఉంచుకొని తెల్లవారిన తరువాత పంపమని నా చేతికి యాభై రూపాయలిచ్చారు. ఆ రాత్రి నేను ఎంతో నిరాశ చెంది మూతపడని కన్నులతో నిద్రలేమితో సూర్యోదయము కొరకు ఎదురు చూస్తున్న సమయంలో నా ఆశాజ్యోతి డా॥ బ్లాంచెర్డ్ దొరగారు తెల్లవారుచుండగానే వచ్చి నన్ను పేరు పెట్టి పిలిచి నీవు బాలుడవని తలచి వెళ్ళి రమ్మని చెప్పుటలో నాకు ఎంతో బాధ కలిగింది. కాబట్టి నీవు వెళ్ళకుండా, కావలి చర్చి పాస్టర్‌గారైన రెవ. జె. ప్రకాశరావు గారి వద్ద నుండి ఒక సిఫార్స్ లెటర్ వ్రాయించుకొని రమ్మని చెప్పారు. నేను అదే రోజు సిఫార్స్ లెటర్ తెచ్చుకొని సెమినరీలో చేరాను. ఆ రోజున నా హృదయంలో ఉప్పొంగిన సంతోషము నాలో ఆనంద డోలికలు కలిగించినది. మరుసటి రోజు తిరిగి నా తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి ఈ సంగతి తెలియజేయగ నా తల్లి బహుగా సంతోషించినది. కాని మా తండ్రిగారు

మాత్రము ఇలా అన్నారు. నీవు నీ చదువులను (బి.ఏ.) ముగించుకొని చేరితే బాగుంటుంది అని కోప్పడినారు. తరువాత తల్లి ఇష్టానుసారంగా సెమినరీలో చేరాను. నాలుగు సంవత్స రాల నా సెమినరీ విద్యలో ప్రతి ఉపాధ్యాయుడు నన్ను మిక్కుటముగా ప్రేమించి ప్రోత్సహించినారు. ఆఖరి సంవత్స రము నా ఉపాధ్యాయులతో కలిసి వాక్యోపదేశము చేయుటకు పిలువ బడుట నాకు వారిచ్చిన ప్రోత్సాహము నేను సేవలో ముందుకు సాగుటకు బహుగా తోడ్పడినవి. 1968 ఏప్రిల్ 8న నా జీవిత ఆధ్యాత్మిక పురోగతి మరచిపోలేని దివ్య మనోహరమైన దినము. ఆ ఉదయ కాలమున సెమినరీ కన్‌వెన్షన్ ఎంతో ప్రేమతో నా కోరిక మేరకు అదే రోజు సెమినెరిలో పనిచేసిన జి.కొండయ్యగారి కనిష్ట పుత్రిక భారతితో వివాహము జరిపినారు. ఆ వివాహమునకు అధ్యక్షుడుగా డా॥ యల్.యఫ్.నోల్‌గారు, వివాహము జరిపించి నది రెవ.గద్దల సాల్మన్‌గారు, సందేశము రెవ. బొంత సామ్యేల్ గారు, ప్రతిష్ట ప్రార్థన చేసింది రెవ. దానం ఇశ్రాయేలుగారు.

అదే సంవత్సరము మే నెలలో అదే సెమినరీలో సమ్మర్ స్కూలు ఉపాధ్యాయునిగా నేను, సండేస్కూలు ఉపాధ్యాయినిగా నా శ్రీమతి ఇద్దరం పిలువబడితిమి. అది మాకు దేవుని సేవ చేయుటకు ఎంతో అత్యున్నత ప్రోత్సాహము ఇచ్చినది. తదుపరి మేము చిన్నవారమైనందున అనుభవము ఎంతో తక్కువ. అందువలన ఎక్కడ పరిచర్య చేయవలెనో తెలియక ఆయన పిలుపు కొరకు కనిపెట్టియున్నాము. ఆ సమయంలో మా తండ్రిగారు రాళ్ళపాడు ప్రాజెక్టు క్రింద కొన్ని ఎకరముల పొలము ఖరీదు చేసి సాగుచేసి వరి పండించు సమయంలో మేము కూడ అక్కడ వుండి ఒక పూరి పాక వేసుకుని ఆ చుటుప్రక్కల పల్లెలో ప్రతిదినము దైవవాక్యము బోధిస్తూ ఆయన సేవలో కొనసాగుచుంటిమి.

1968 ఆగష్టు 8వ తేది రాత్రి మేము ఆరు బయట పడుకొని నిద్రించుచున్నాము. అప్పుడు తెల్లవారు జామున అలికిడికి లేచి మరలా పండుకొనినాను. అప్పుడు మగత నిద్రలో వుండగ కొన్ని గడియలు గడిచిన పిదప మూడుసార్లు వెనువెంటనే ప్రభుదాసు, ప్రభుదాసు, ప్రభుదాసు అను పిలుపు వినబడినది. ఉలిక్కిపడి కన్నులు తెరచి కూర్చున్న ప్పుడు మిరుమిట్లు గొలిపే వెలుగుతో కూడిన చేతులు ఆ చేతులలో బంగారు వన్నె మెరుపుతో కూడిన విత్తనములు చూచితిని. అప్పుడు నేను వెనువెంటనే నా వస్త్రము పట్టగ వాటిలో ఆ విత్తనములు వేసి ఆ చేతులు అదృశ్యమైనవి. వెంటనే నేను నా వస్త్రములో చూడగా ఆ విత్తనములు కూడ అదృశ్యమైనవి. ఆ దృశ్యము కనుమరుగైన వెంటనే నా భార్యను, నా తల్లిదండ్రులను నిద్రలేపి సంగతి చెప్పి వెంటనే అందరము కలిసి మోకరిల్లి ప్రభు యేసుని నామమునకు ఘనత కలుగునట్లుగా ప్రార్థించితిమి. నేటికిని ఆ దృశ్య దర్శన స్పందన నా కనుపాపలలో ప్రతిబింబిస్తూ పతన సమయంలో నన్ను మేలు కొల్పడానికి తేజోమయము చేస్తుంది. ఆ రోజు మధ్యాహ్న సమయానికి టి.జె.గ్రిప్సన్‌గారి నుండి నలభై రూపాయలు మనియార్డర్ వచ్చింది. ఆ మనియార్డర్ ఫారములో నంద్యాల పొల సంఘ ప్రెసిడెంట్ గారి అడ్రసు ఇచ్చి ఆ ప్రాంతపు పరిచర్యకు వెళ్ళమని వ్రాశారు. అప్పుడు నేను కనిన దృశ్యదర్శన మాలికలోని అర్థము పరమార్థము నాకు బోధపడింది. వెనువెంటనే నేను ఏమీ ఆలోచించక అది దేవుని పిలుపు అని ఎంచి, ఇక ఏ మాత్రము ఆలస్యం చేయక, పోయి ఎలా ఉంటుందో చూచి వద్దాము అని అనుకోకుండా, ఏమి ఇస్తారో లేదో అని సంశయింపక, ఒక్కడినే వెళ్ళి వద్దామని తలంచక, ఆగష్టు 12వ తేదీన నేను, నా భార్య ఇద్దరం కలసి బయలుదేరి నంద్యాల చేరాము.

1968 నుండి 1979 వరకు నంద్యాల పొల సమాజములో నల్లమల్ల కొండలలోని తండాలలో బహు భయంకరమైన ప్రాంతాలలో ప్రభువు తోడు నీడగా వుండి నాతో తన విస్తారమైన సేవను విరివిగా చేయుటకు నడిపించి నాడు. ఆ ప్రాంతములో బాప్టిస్టు పొలము ఫలించలేదని డా॥ స్ట్రాంగర్ మిషనరీగారు నాటి యస్.పి.జి. అని పిలువబడే సి.యస్.ఐ. చర్చి పాఠశాలను మందిరమును అమ్మి వారి దేశమునకు వెళ్ళిపోయారు. డా॥ గ్రిప్సన్‌గారు ఆ ప్రాంతపు పరిచర్య కొనసాగించడానికి రెవ. కె. బాలకోటయ్యగారిని, రెవ. కె. మాథ్యూస్‌గారిని మరియు నన్ను ఆ ప్రాంత పరిచర్య జరగడానికి పిలిపించారు. ఆనాటి ఆ పరిచర్యలు స్వపోషక సంఘాలుగా తీర్చబడినాయి. మొట్టమొదటగా మమ్ములను రాయపాడు అను ఒక కుగ్రామమునకు పంపినారు. రాకపోకలకు ఆనాటి స్థితిగతులే వేరు. రోడ్లు లేవు, బస్సులు లేవు. ఎక్కడికైనా కాలినడకన నడచి వెళ్ళవలసిందే. ఆ రోజులలో భయంకరమైన కరువు కాలము వచ్చింది.

(సశేషం)

ధారావాహిక

# నిత్యజీవజలము

6

ఈ బైబిల్ వృత్తాంతమును క్రమంగా అర్థం చేసుకోవడానికి బైబిలులోని ముఖ్య ప్రదేశాలను, కాలములను గురించి చదివినట్లయితే కొంత అవగాహన వస్తుంది. మచ్చుకు కొన్ని ఉదాహరణలను ఈ క్రింద గమనించగలము.

పాత నిబంధన చరిత్ర, ఇంచుమించుగా ఏదేను తోట, అరారాతు పర్వత ప్రదేశం, బాబేలు, కల్దీయుల ప్రదేశమైన ఊరు, అబ్రాహాము దినములలోని కనాను, యోసేపు కాలములోని ఐగుప్తు, సీనాయి పర్వతము, ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణము, యెహోషువ కాలములోని కానాను, ఇశ్రాయేలీయులను (ఉత్తర దేశము) చెరగొనిపోయిన అస్సీరియా, యూదులను (తూర్పు దేశము) చెరగొనిపోయిన బబులోను, యూదులు చెర నుండి తిరిగి వచ్చిన కానాను ప్రాంతములు పాత నిబంధన చరిత్రను విపులంగా వివరిస్తాయి.

అలాగే ముఖ్య కాలములను పరిశీలినిచిన పరిశుద్ధ గ్రంథములోని చరిత్ర సారాంశము అర్థమవుతుంది.

**1. పితరుల కాలము :** ఇందులో సృష్టి, మానవుని ఆధ్యాత్మిక పతనము, మహా ప్రళయము, జనులు చెదరిపోవుట, రాజ్యాల అవతరణ, బహు భాషల విస్తరణ, అబ్రాహాము పిలుపు, యాకోబు సంతతి ఐగుప్తుకు వలన వచ్చుట.

**2. నాయకుల కాలము :** ఐగుప్తులో మోషే నాయకత్వము మొదలు ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణము, పాలు తేనెలు ప్రవహించు కానాను ప్రవేశము, నాయ్యాధిపతుల నాయకత్వము.

**3. రాజుల కాలము :** సౌలు మొట్టమొదటి రాజుగా అభిషేకించబడిన నాటనుండి వారు చెరలోనికి కొనిపోబడే వరకు వున్న కాలము. ఇందులో దావీదు కాలమునాటి ఐక్యరాజ్యము సొలొమోను తర్వాత ఇశ్రాయేలు, యూదాలుగా విభజింపబడిన ఉత్తర రాజ్యము, దక్షిణ రాజ్యము ఆయా రాజులు రెండు దేశాలను పరిపాలించడం, వారి కాలములో ప్రవక్తల పరిచర్య.

**4. పరరాజుల పరిపాలనా కాలము :** అస్సీరీయులు ఇశ్రాయేలీయులను, యూదావారు బబులోను రాజ్యములకు చెరకొని పోబడినది మొదలు క్రీస్తు వరకు ఉన్న కాలము. ఇక్కడ మనము ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు మరియు ప్రవక్తలైన దానియేలు, యెహెజ్కేలు నుండి మలాకీ వరకు కనిపిస్తారు.

**5. యేసుక్రీస్తువారి కాలము :** మొదటి నాలుగు సువార్తలలో విపులంగా వ్రాయబడింది.

**6. సంఘ కాలము :** క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియైయుండగా యెరూషలేములో ప్రారంభమైన సంఘం, యూదయ, సమరయ దేశములలోనేగాక భూదిగంతములలో, అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద కట్టబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయముగా వృద్ధిపొందుచున్న ఈ కాలము.

ఇప్పుడు ఒక్కో పుస్తకములో వున్న విషయాన్ని ఒక్క మాటలో చెప్పుకొని బైబిలు సారాంశాన్ని తెలుసుకుందాం. నిజానికి పుస్తకము యొక్క పేరులోనే సారాంశము ఇమిడి వుంది.

**ఆదికాండము :** సృష్టి

**నిర్గమకాండము :** ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణం

**లేవీయకాండము :** ధర్మశాస్త్రము

**సంఖ్యాకాండము :** పన్నెండు గోత్రములు

**ద్వితీయోపదేశకాండము :** ధర్మశాస్త్ర ఆచరణ వక్కాణించుట

**యెహోషువ :** కానాను ప్రవేశము

**న్యాయాధిపతులు :** యూదులు దేవునికి వ్యతిరేకముగా ప్రవర్తించుట

**రూతు :** విడుదల

**1సమూయేలు :** సమూయేలు, సౌలు, దావీదుల నాయకత్వములో ఇశ్రాయేలు

**2సమూయేలు :** దావీదు పరిపాలన, యూదా రాజ్యము

**1రాజులు :** ఐక్యముగా వున్న ఇశ్రాయేలు రాజ్యము విడిపోవుట

**2రాజులు :** విడిపోయిన రాజ్యము (ఇశ్రాయేలు దేశము, యూదా దేశము)

**1దినవృత్తాంతములు :** వంశావళి చరిత్ర

**2దినవృత్తాంతములు :** చరిత్ర

**ఎజ్రా :** యూదుల పునరాగమనము
**నెహెమ్యా :** యెరూషలేము గోడ తిరిగి కట్టించుట
**ఎస్తేరు :** తన జాతి ప్రజలను రక్షించుకొనుట
**యోబు :** ఓర్పుతో కూడిన విశ్వాసము
**కీర్తనలు :** స్తుతిగీతము
**సామెతలు :** మనకు జ్ఞానము పుట్టించునవి
**ప్రసంగి :** మానవుని తర్కము
**పరమగీతము :** దేవుని ప్రేమ
**యెషయా :** క్రీస్తు రాకను గూర్చిన ప్రవచనము
**యిర్మీయా :** రాబోవు దేవుని తీర్పు
**విలాపవాక్యములు :** యెరూషలేమును గురించి విలపించుట
**యెహెజ్కేలు :** మర్మములు, తీర్పు, మహిమ
**దానియేలు :** నాలుగు రాజ్యముల వైభవము, వాటి పతనము
**హోషేయ :** పశ్చాత్తాపముకైన పిలుపు
**యోవేలు :** ప్రభువు దినము
**ఆమోసు :** పాపముకై దేవుని తీర్పు
**ఓబద్యా :** ఎదోము పతనము
**యోనా :** నీనెవె మీద దేవుని కృప
**మీకా :** రాబోవు రాజ్యము
**నహూము :** నీనెవె పతనము
**హబక్కూకు :** కల్దీయుల తప్పిదములు
**జెఫన్యా :** యూదా పాపము
**హగ్గయి :** దేవాలయ నిర్మాణము
**జెకర్యా :** క్రీస్తును గురించిన ప్రవచనము
**మలాకీ :** బాప్తిస్మమిచ్చు యోహాను గురుతులు
**మత్తయి :** రాజైన క్రీస్తు
**మార్కు :** పరిచారకుడైన క్రీస్తు
**లూకా :** మనుష్యకుమారుడైన క్రీస్తు
**యోహాను :** దేవుని కుమారుడును, దేవుని (తండ్రి) మూర్తిమత్యమునైన క్రీస్తు
**అపొస్తలుల కార్యములు :** భూదింగత సువార్త, పరిశుద్ధాత్మ క్రియలు
**రోమీయులకు :** కృప వలన రక్షణ
**1కొరింథీయులకు :** క్రైస్తవ ప్రవర్తన
**2కొరింథీయులకు :** క్రైస్తవ ప్రవర్తన, జీవితము
**గలతీయులకు :** క్రీస్తునందలి స్వాతంత్ర్యము, కృపవలన రక్షణ
**ఎఫెసీయులకు :** క్రీస్తు శరీరమైన సంఘము
**ఫిలిప్పీయులకు :** ప్రభువునందలి ఆనందం
**కొలస్సయులకు :** ఆదిసంభూతుడైన దేవుడు ఆయన మహిమ
**1,2థెస్సలొనీకయులకు :** దేవుని రాకడ, ఆశీర్వాదకరమైన నిరీక్షణ
**1తిమోతి :** సంఘక్రమము, నియమములు, పెద్దల అర్హతలు
**2తిమోతి :** సత్యవాక్యమునందు స్థిరముగా నుండుట
**తీతుకు :** సంఘము, పెద్దలుగా వుండుటకు అర్హతలు
**ఫిలేమోనుకు :** సహోదర ప్రేమ
**హెబ్రీయులకు :** ప్రధానయాజకుడైన క్రీస్తు
యాకోబు : క్రియల మూలమైన విశ్వాసము
**1,2పేతురు :** స్థిరమైన విశ్వాసము, రాబోవు మహిమ
**1,2,3యోహాను :** సత్య జీవితము, సహోదర ప్రేమ
**యూదా :** పాపుల అంత్యదశ
**ప్రకటన :** యుగాంతం, నూతన సృష్టి

ఒకసారి 'అవర్ డైలీ బ్రెడ్' తెలుగు వర్షన్‌లో బైబిలు గ్రంథ ఔన్నత్యమును గూర్చి చదివాను. ఒక పాస్టర్‌గారు, ఖగోళశాస్త్ర ప్రొఫెసర్‌గారు కలిసి విమాన ప్రయాణము చేస్తూ ఒకరిని ఒకరు పరిచయం చేసుకుంటూ వారి వారి ఉద్యోగాలను గురించి వాఖ్యానించుకుంటున్నారు.

ప్రొఫెసర్ పాస్టర్‌తో "బైబిలు చెప్తుంది చాలా సామాన్యమైన సందేశం. దాని సారాంశము 'నీ పొరుగువారితో మర్యాదగా వుండు, గొడవ పెట్టుకోకు' అని". అందుకు పాస్టర్‌గారు "చాలా బాగుంది. ఖగోళశాస్త్రమంటే 'ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్‌స్టార్. హౌ ఐ వండర్ వాట్ యు ఆర్ అంతేకదా" అన్నాడంట

ఇంకా ఏమని వుందంటే, బాలుడు సహితం బైబిలు సత్యాలను అర్థం చేసుకోగలిగినా, పఠించడానికి పూనుకున్న వారికి అనంత విశ్వంలా అనిపిస్తుంది. ఒకటే భాగాన్ని ఎన్నసార్లు చదివినా ప్రతిసారి మరింకెంతో అర్థం అవుతుంది. బైబిలు సముద్రం వంటిదని దానిలో ఈత కొట్టవచ్చు. అందులోనే మునిగిపోవచ్చు. అయితే దానిలోని సత్యాలను గ్రహించడానికి, ఆచరించడానికి సమయం వెచ్చించేవారు శాశ్వతమైన మార్పునొందుతారు అని వ్రాయబడి వుంది.

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

రాబోవు "యుగము" యొక్క పునర్జన్మమందు ఇక్కడ ఏక వచనము ఉపయోగించబడియున్నది. కాబట్టి ఇది నిత్యజీవమును గురించి చెప్పిన మాట కాదు. ఎందుకనగా నిత్యజీవము అనునది అనేక యుగములతో కూడినది (ఎఫెసీ. 2:6). రాబోవు యుగములు ఎఫెసీ. 3:21లో తరతరములని 1తిమోతి 1:17లో యుగయుగములని నిత్యజీవమును గురించి చెప్పబడినది. తిరిగి జన్మించుట ద్వారా నిత్యజీవాన్ని ఇప్పుడే ఉచితముగా పొందినట్లు గ్రహించుచున్నాము (యోహాను 3:6; 17:3; రోమా 6:23). అయితే రాబోవు 'యుగ జీవితము' ఫలముగా చూడబడుచున్నది. ఇది క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనలో దొరుకుతుంది.

యెషయా 11:9లో చెప్పబడిన విధముగా సముద్రములు జలములతో నిండియుండును గనుక ఆ యుగమునందలి స్థితిగతులు అద్భుతమైన ఆశీర్వాదముగా వుండును. క్రీస్తుయేసు సహవాసములో ఈ విధమైన మహిమగల పరిపూర్ణ జీవితము క్రియలకు తగిన ఫలముగా ఆ యుగమందు అనగా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనలో విధేయుడైన విశ్వాసికి లభించును. ఇటువంటి ప్రతిఫల జీవితము ఆయన కొరకు సమస్తమును విడిచి, త్యజించిన వారికి మాత్రమే లభిస్తుంది. పరిశుద్ధ గ్రంధములో ఈ విధమైన ఆశీర్వాదాలను విశ్వాసులు పోగొట్టుకొనకూడదని అనేక చోట్ల హెచ్చరికలు ఇవ్వబడినవి (1కొరింధి. 6:7-10; గలతీ. 5:19-21; ఎఫెసీ. 5:3; మత్తయి 10:38,39, 16:24-27; మార్కు 8:34-38).

యేసుప్రభువు ఎవరెవరి క్రియలకు తగినట్లుగా వారికి ఫలమునిచ్చుటకు తిరిగి వచ్చినప్పుడు రూపాంతరం పొందిన జీవితంలో శాశ్వత ఆనందం పొందునట్లు ఇహ సంబంధమైన భోగేచ్ఛల జీవితమును మనం చంపుకొనవలెను.

మత్తయి 16:27 'ఫలమును' గూర్చి తెలుపుతుంది. ఇక్కడ శిష్యత్వము విధేయతతో కూడినది. మనం ఇహలోక ఆశలను విసర్జించి దేవునికి విధేయులమైయున్న యెడల రాబోవు యుగమందు దేవునితో (యేసుతో) వెయ్యేండ్ల పరిపాలనలో చెప్పనశక్యమగు ఆనందమునను భవించవచ్చు లేక అవిధేయులమై క్రీస్తులోనికి రూపాంతరం పొందని జీవితములలో లోకమును దానియందలి ఇచ్ఛలను అనుభవించిన యెడల రాబోవు యుగములోని నిత్యానంద సంతోషములను పోగొట్టుకొందుము. రాబోవు యుగము అనగా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలన. అదే పరలోక రాజ్యము.

క్రీస్తుకు చేసే మన సేవలలో అనగా రక్షింపబడిన తరువాత మనం జీవించే క్రైస్తవ జీవితములో మనము నమ్మశక్యముగా ఉన్న యెడల, దానికి ప్రతిఫలముగా ఆయన రాజ్యములో ఆయనతో పాలించి ఆనందించు ధన్యతను క్రీస్తు మనకు అనుగ్రహిస్తాడు (మత్తయి 25:14-23; లూకా 19:11-19). మనమాలాగు చేయని యెడల ఈ ప్రతిఫలమును నష్టపోతాము (మత్తయి 25:24-30). లూకా 19:20-26 యేసుక్రీస్తు రాజ్యమగు వెయ్యేండ్ల పరిపాలనలోనికి ప్రవేశం పోగొట్టుకొనినవారు "వెలుపటి చీకటిలోనికి త్రోసివేయబడతారు (మత్తయి 25:30). ఇచ్చట ఏడ్పును, పండ్లు కొరుకుటయు వుండును. ఆయన సేవకులకు (విశ్వాసులకు) ఇచ్చే తీర్పులన్నియు వారి వారి సేవా పనుల మీద ఆయన తీర్పు ప్రకారం వెలుపట (ఈ చీకటిలో వేయబడుట, అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును అనే ఈ శిక్ష ఎంత భయంకరముగా వుంటుందో తెలియదు). చీకటిలో వేయబడుట అనేది శిక్ష మాత్రమే కాని నిత్యజీవమును పోగొట్టుకొనుట కాదు. ఉదా: కుమారుడు చేసిన తప్పుకు శిక్షననుభవించునేగాని వారసత్వము పోగొట్టుకొనడు (2సమూ. 7:14,15; కీర్తన 89:30-34). ఈ భాగాలన్నీ కూడా క్రీస్తు న్యాయపీఠం యెదుట అనుకూల ప్రతికూల ఫలములకు సంబంధించినవి (మత్త. 25:19; లూకా 19:15).

హెబ్రీ. 2:5,6లో చెప్పినట్లు రాబోవు యుగము దేవుడు దేవదూతలకు అప్పగించలేదు కాని క్రీస్తుతో కలసి యేలుటకు మానవులకు అప్పగించాడు. దేవుడు మానవుని చేయుటలో తన సంకల్పమగు ఆ.కా. 1:25-27లో చెప్పబడిన విధంగా క్రీస్తుతో కూడా ఏలుటకు జయించిన వారికి వెయ్యేండ్ల పరిపాలనలో ఆ స్థితిని మరల కలిగించును (ప్రకటన

20:4). కాబట్టి హెబ్రీ. 6లో చెప్పబడిన అనేకమైన హెచ్చరికలు నిత్యజీవమును పోగొట్టుకొనుటకు సంబంధించినవి కావు కానీ క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనయందు ప్రవేశాన్ని కోల్పోవుట గురించి అనునది గమనించాలి. హృదయ కాఠిన్యత, అవిధేయత (హెబ్రీ. 3:7, 4:7) ఆత్మ సంబంధమైన ఎదుగుదల లేకపోవుట (హెబ్రీ. 11:6,8; హెబ్రీ. 10అ) క్రీస్తువైపుచూస్తూ పరుగెత్తే పరుగుపందెంలో తండ్రి చేసే శిక్షణను నిర్లక్ష్యము చేయుట ద్వారా, తన జ్యేష్టత్వమును అమ్ముకొనిన ఏశావువలె ప్రవర్తించుట ద్వారా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనలో ప్రవేశించము. కానీ నిత్యజీవమునకు మాత్రము వారసులము. క్లుప్తంగా చెప్తే యేసుక్రీస్తును నమ్మి రక్షింపబడిన వారు వారి రక్షణను ఎన్నటికీ పోగొట్టుకొనరు. అనగా అందరికీ నిత్యజీవములో ప్రవేశమున్నది. ఈ నిత్యజీవము క్రీస్తు ద్వారా ఉచితముగా ఇవ్వబడింది. ఇది క్రియవలన కలిగినది కాదు. అయితే ఈ రక్షించబడినవారు క్రియల వలన పోగొట్టుకొనునది నిత్యజీవమునకు ముందుగా వచ్చు యుగము. అదే క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలన లేక క్రీస్తు రాజ్యము. దీనికి ఇశ్రాయేలీయులు చక్కటి సాదృశ్యము ద్వితీ. 1-10 అధ్యాయములలో ఇంకా అనేక భాగాలలో (1కొరింథీ. 10:1,13) చక్కగా చెప్పబడింది. ఇశ్రాయేలీయులు రక్తము ద్వారా ఐగుప్తు నుండి విడుదల పొంది అరణ్యములో ప్రవేశింపవలెను అనేది దేవుని సంకల్పము. వాగ్దానము చేయబడిన భూమి క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనకు సాదృశ్యము ఈ అరణ్య ప్రయాణంలో వారు ఎన్నో శ్రమలు, సంకటములు, ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చెను. జయించిన వారే కానానులో ప్రవేశించారు. చాలామంది ప్రవేశింపలేకపోయారు. 1కొరింథీ. 10:1-13లో చెప్పిన విధంగా వారందరూ ఒకే ఆహారము (మన్నా)ను భుజించారు. ఈ మన్నా క్రీస్తుకు సాదృశ్యము. ఒకే బండలోని నీరు త్రాగారు. ఆ బండ నీరు క్రీస్తుకు సాదృశ్యము. అయితే వారి అవిధేయత వలన దేవుని సంతోషపరచనందున చాలామంది అరణ్యములోనే రాలిపోయారు. అందరూ ఐగుప్తు నుండి విడుదల పొందిన వారే. చాలాసార్లు వీరు ఐగుప్తును జ్ఞాపకము చేసుకొని తిరిగి పోవాలని ఆశించిన ప్పటికీ కూడా విశ్వాస జీవితం నుండి పడిపోయినప్పటికీ (సంఖ్యా. 14:1-4) వారి యాత్ర కొనసాగుతూనే వుంది. వారు దేవుని జనాంగముగానే (పిల్లలుగానే) పిలువబడ్డారు. వారు అలయలేదు, వారి వస్త్రములు పాతగిలలేదు. ఆశ్చర్యకరముగా వారికి దేవుడు ఆహారము నీరు అనుగ్రహిస్తూనే వున్నాడు. పాత నిబంధనలో ఎక్కడా వారు దేవుని పిల్లలు కారు అని వ్రాయబడలేదు. వారు వెయ్యేండ్ల పరిపాలనకు సాదృశ్యమైన కానానుకు చేరలేదు కాని చనిపోయి దేవుని దగ్గరకు అంటే నిత్యజీవానికి వెళ్ళారు. ఎందుకంటే వారు దేవుడు ఏర్పాటు చేసుకొనిన దేవుని జనాంగము. వాళ్ళంతా నిత్యజీవాన్ని పోగొట్టుకున్నారు అనుకొనటం అవివేకం. కనుక పైన చెప్పిన విధంగా రక్షించబడిన వారిని వారి తప్పిదములనుబట్టి దేవుడు శిక్షించునేగాని వారికి తన రక్షణకు దూరము చేయడు అనునది సత్యము కనుక మన రక్షణ భద్రపరచబడి యున్నది.

**యాకోబు 2:14-24**

ఇప్పుడు విశ్వాసులకు యాకోబు 2:14-24లో చెప్పిన విధంగా రక్షణ ఉచితమే. అయితే మరి యాకోబు క్రియలు లేని విశ్వాసము మృతము అని ఎందుకు వ్రాశాడు అని ప్రశ్నిస్తారు. నిజమే చాలామంది విశ్వాసులు ఈ వాక్యభాగాన్ని పౌలు వ్రాసిన రోమా 3:26, 4:6 సరిగా సమన్వయం చేసుకోలేకపోతున్నారు. యాకోబు 2:12,13 వచనాలు విశ్వాసుల తీర్పుతో మొదలవుతాయి "తీర్పు పొందబోవు వారికి" తగినట్లుగా మాట్లాడుడి, ఆలాగుననే ప్రవర్తించుడి" అని ఇక్కడ వ్రాయబడింది. విశ్వాసులకు మాత్రమే వారు భూలోకంలో జీవించిన క్రైస్తవ జీవిత సరళిని (క్రియలను) బట్టి తీర్పు జరుగుతుందని కాని ''నిత్యజీవితము'' పోగొట్టుకొనే ప్రసక్తి కాదు. వెంటనే క్రియలు లేని విశ్వాము వలన నీకేమి ప్రయోజనము ఆ విశ్వాసము నిన్ను రక్షిస్తుందా? (14) అని ప్రశ్నిస్తాడు. ఈ వచనమే విశ్వాసికి అర్థంకానిది. తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి. దీనికి ముందుగా రక్షణ అనే మాటను సరిగా అర్థం చేసుకోవాలి. మనం మొదటిలోనే తర్జుమా చేసేటప్పుడు వాక్య భాగాలను వాటి సందర్భాన్నిబట్టి అర్థం చేసుకోవాలి అనే నియమము గురించి ప్రస్తావించాము. ఇక్కడ 'రక్షణ' అనే మాట సరిగా అర్థం చేసుకోవాలి. ఉదా: 'వాని ముఖంలో రంగుమారింది' అంటే నలుపు రంగు తెలుపుగానో, తెలుపు నలుపుగానో మారింది అని అర్థం కాదు.

# మహా యజ్ఞమ్



రానున్న నిష్కళంక దైవావతార మూర్తి యొక్క లోకరక్షణార్ధ మరణంలో, పై సూచనలకు సరైన అర్ధాను గుణ్యమైన విషయాలు సంభవం కావాలని బోధపడుతుంది. కాని భగవంతుడవతరించి పాపులను రక్షించడానికి యజ్ఞ పశువుగా చనిపోయి మృత్యుంజయుడైనట్లు మన దేశ, అవతార చరిత్రలయందు కానరాదు. అయితే మన ఆసియా ఖండమునందే మధ్యధరా సముద్ర తీరమునున్న భూమధ్య దేశమగు పాలస్తీనా దేశం (ఇశ్రాయేలు)లో ఒక పవిత్ర కన్యక గర్భంలో ఉద్భవించిన దైవావతారునియందే ఈ లక్షణములన్నీ ఉన్నాయి. నిష్కళంకుడై పరమ పవిత్ర జీవితంతో మర్త్యా మర్త్యులు, అంటే దైవత్వ, మానవత్వాలు మూర్తీభవించి వున్న ఈయన తాను మానవ రక్షణార్ధమై యజ్ఞమై చనిపోయి మృత్యుంజయుడనై జీవింతునని వెల్లడించాడు. పాపాసక్తులైన దుర్మార్గులు కొందరు ఈ అవతారమూర్తి బోధన జీవితమును చూచి అసూయచే ఆయనను చంపనుద్దేశించారు. అయితే ఆయన, తానే వారికి పట్టుబడి, పురుష సూక్తయందలి విరాట్పురుష యజ్ఞంవలె ఆ దుష్టులచే చంపబడి మరణాన్ని జయించి లేచిన విధము చూస్తే ఋగ్వేదంలోని యజ్ఞ పశువును గురించి వివరించినదంతా ఈయన యందు నెరవేరినట్లు విశదమౌతున్నది.

**యజ్ఞ అజం – యేసుక్రీస్తు**

1. మచ్చలేని మేక – పాపం లేని దైవమానవుడు
2. తలకు బలుసు కంప చుట్టాలి – తలకు ముండ్ల కిరీటం పెట్టాలి
3. యూప స్తంభానికి కట్టాలి – సిలువ అను కొరత మ్రానుపై అంటగొట్టారు.
4. రక్తం స్రవించేలా నాలుగు కాళ్ళలో మేకులు కొట్టాలి – రెండు హస్తాల్లో, రెండు పాదాల్లో మేకులు కొట్టారు.
5. మేకపై ఉండే కచ్చడాన్ని నలుగురు ఋత్వికులు పంచుకోవాలి – సిలువ వేసిన వారు క్రీస్తు వస్త్రాన్ని పంచుకున్నారు.
6. దాని ఎముకలలో ఒక్కటి కూడా విరువబడకూడదు – క్రీస్తు ఎముకలు విరువబడలేదు.
7. మేకకు సోమరసం త్రాగించాలి – చిరక అను చేదును త్రాగించారు.
8. వధానంతరం ప్రాణ ప్రతిష్ట చేయించాలి – క్రీస్తు మృత్యుంజయుడయ్యాడు.
9. దాని మాంసాన్ని భుజించాలి అని వ్రాయబడింది – క్రీస్తు లోక రక్షణార్ధం తన పరిత్యాగాన్ని కలకాలం జ్ఞాపకం చేసుకొనేలా రొట్టెను, ద్రాక్షరసాన్ని శిష్యులకు పంచి ఇచ్చాడు. రొట్టె తన దేహానికి, ద్రాక్షరసం తన రక్తానికి, చిహ్నాలని వక్కాణించాడు.

ఈ విధంగా "పాలస్తీనా దేశంలో వెలసిన దైవావతారుడు పాపాత్ముల రక్షణకై ప్రాయశ్చిత్తార్ధ యాగమును నెరవేర్చినాడని విశ్వసిస్తే, ఇదియే పాపాత్ములకు తరుణోపాయం ఔతుంది. ఇది నిజమైన విరాట్పురుషావ తారమని స్పష్టమగుచున్నది. ఈ సత్యమును గ్రహించక నేటికీ స్మార్తులు, మేకను బలిగా అర్పిస్తున్నారు. కొందరు పిండిమేకను అర్పిస్తున్నారు. మహ్మదీయులు (బక్రీద్) మేకను పండుగగా ఆచరిస్తున్నారు. శాక్తేయులు దేవీ దేవతలకు జంతుబలులర్పిస్తున్నారు. యూదులు కూడా ఆయా బలులు అర్పిస్తున్నారు. అయితే యజ్ఞయాగాల గురించి సత్యవేదం, "యత ఏతాని ఛాయా స్వరూపాణికిస్తు సత్యమూర్తిః క్రీష్టః" అంటే బలులు – రాబోవు వాటి ఛాయయే గాని నిజ స్వరూపము క్రీస్తులో వున్నది అని కొలస్స. 2:17లో ఉంది. లోక పాపములను మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల క్రీస్తే సుమా (యోహాను 1:29) వేదాల్లో పేర్కొనబడిన నరమేధ, అశ్వమేధ అజామేధా యజ్ఞములు క్రీస్తు సిలువ మ్రానుపై నెరవేర్చిన మహాయాగమునే సూచించుచున్నవి.

యుగయుగాల తన రక్షణ సంకల్పాన్నిబట్టి జగద్రక్షణకై తనను తానే సమర్పించుకొనిన పరమాత్ముడు తన ప్రవక్తలకు ప్రత్యక్షమైనప్పుడు "తతోజగతః సృష్టి కాలాచ్ఛేదిత స్యమేషవత్సః " (ప్రత్యక్షీకరణము 13:8) అంటే జగదుత్పత్తి మొదలుకొని, వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల క్రీస్తు ఎప్పుడు సిలువ వేయబడెను? – లోకం పుట్టుటకు పూర్వమే. ఆయన లోకమందు

అవతరించి ఈనాటికి 2009 సంవత్సరములే గదా? అవును. అయితే ఆయన లోకము పుట్టుటకు పూర్వమే ఉన్నాడు. అప్పుడాయన చేసిన యజ్ఞమేది? ఋగ్వేద, పురుష సూక్త యందు వివరింపబడిన, మానవ యజ్ఞమే అది. అందువల్లనే యాగము ఆచరణ సహాయమున ప్రపంచం ఉద్భవించింది. యాగము ఆచరణ శక్తి సహాయంతో ప్రపంచం నిలిచింది. ప్రపంచ గర్భమే యాగమ విధియని వేదం వెల్లడించింది. ఋగ్వేదం ప్రథమ మండలం, 164వ సూక్తంలో ఒక వేదాంతి ఇలా అంటున్నాడు. "బాహ్య సిలువ ద్వారా అంతః సిలువను చూశాను. అయితే కాలము సంపూర్ణమైనప్పుడే ఆయన మహాయజ్ఞాన్ని నెరవేర్చాడు. 'కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను' (గలతీ4:4). 'జగత్తు పునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయాలు శ్రమపడవలసి వచ్చెను. అయితే ఆయన యుగయుగాల సమాప్తియందు తనను తానే బలిగా అర్పించుకొనుట వలన, పాప నివారణ చేయుటకై ఒక్కసారే ప్రత్యక్ష పరచబడెను (హెబ్రీ. 9:26).

ఈ మహాయజ్ఞ ఫలితాలెవ్వి? క్రీస్తు యొక్క మహాయజ్ఞం లోని, ఒక్కొక్క లక్షణం తగిన సత్ఫలితాన్న కలిగి వుంది. మరి ఒక పాపరహిత మానవుడు తనను తాను అర్పించుకు న్నప్పుడు కలిగే ఫలితమేమి? - దీనికి జవాబు మనం ముందుగానే చాందోగ్య ఉపనిషత్‌లో చూశాం. "ఈ మనుష్యుడు (పురుష) పాపములన్నిటికీ అతీతుడు. ఆయనను నమ్మి అనుసరించేవాడు, తాను కూడా పాపములకు అతీతుడై ప్రవర్తిస్తాడు" అని అర్థం. అవును, పాపులను తమ పాపముల నుండి రక్షించేందుకే పరమ పురుషుడైన యేసుక్రీస్తు ఈ లోకంలో అవతరించాడు. పాపరహితుడైన ఆ పురుషుడు, మనలను పాపరహితులుగా చేసేందుకు మహాయజ్ఞంగా బలి అయ్యాడు.

పరిశుద్ధ యోహాను : "దేవుని కుమారుడైన యేసు రక్తం సకల పాపముల నుండి మనలను శుద్ధీకరించును. నీతిమంతుడైన యేసుక్రీస్తు మన పాపములకు సర్వలోక పాపములకు ప్రాయశ్చిత్తమై ఉన్నాడు", అని వ్రాశాడు. యజ్ఞం మూలముగా ప్రజలు అనృత (పాపం) వరుణ నుండి విడిపింపబడతారు". మహా సముద్రాల ఏలిక వరుణుడు అతని చేతిలో ఒక త్రాడు ఉంటుందట. దాని పేరే వరుణపాశం. యజ్ఞాచరణ వలన ప్రజలు వరుణ పాశం నుండి తప్పింపబడతారు. బైబిల్లో ప్రకటన గ్రంథం 13:1లో ఉన్న ప్రకారం సముద్రం నుండి, ఒక పరిపాలకుడు రానున్నాడు. "పది కొమ్ములు, ఏడు తలలుగల ఒక క్రూర మృగము సముద్రము నుండి పైకి వచ్చెను" అని వ్రాయబడింది. వరుణపాశం నుండి మనల్ని విమోచించడమే పురుష ప్రజాపతి యజ్ఞం యొక్క ముఖ్యమైన ప్రయోజనం. దురాత్మ యొక్క దుశ్చర్యను నాశనం చేసి మనలను పాపం నుండి తప్పించడమే యజ్ఞం యొక్క ప్రధాన కారణం. చాందోగ్య ఉపనిషద్ "తామ రాకుపై నీటి బొట్టు అంటనట్లే యజ్ఞ ఫలితాన్ని తెలిసిన వానికి దుశ్చర్య (పాపం) అంటదు" అని తెలుపుతుంది.

### అపొస్తలుడైన పౌలు సాక్ష్యము

"పూర్వము దూషకుడను, హింసకుడను, హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా ఎంచి, నాకు బలము చేకూర్చిన మన ప్రభువైన యేసుక్రీస్తుకు కృతజ్ఞుడనైయున్నాను". తెలియక అవిశ్వాసం వలన చేసితిని గనుక కనికరింపబడితిని. ప్రభువు యొక్క కృపయు, యేసుక్రీస్తునందున్న విశ్వాసమును, ప్రేమయు, అత్యధికంగా విస్తరించెను. పాపులను రక్షించుటకు యేసుక్రీస్తు, ఈ లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు, పూర్ణాంగీ కారమునకు యోగ్యమైనదియు అయివున్నది. అప్పటి వారిలో నేను ప్రధానుడను (1తిమో. 1:13-15) సజీవయాగము - మహాయజ్ఞం యొక్క చతుర్దశ : ప్రస్తుతం మనం ఈ మహాయజ్ఞ నాల్గవదశలో నివసిస్తున్నాం. ఈ లోకంలో పాపానికి దూరంగా జీవిస్తున్నాం. "పవిత్రమును, దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా, మీ శరీరములను, ఆయనకు సమర్పించు కొనుడని, దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొను చున్నాను" (రోమా 12:1) అని భక్తుడైన పౌలు ఇది మన ఆధ్యాత్మిక విశ్వాసక్రియ అని వక్కాణిస్తున్నాడు. పాత నిబంధనలో అబ్రాహాము యజ్ఞార్పణమును, ఆరాధనగా అభివర్ణిస్తున్నాడు. క్రొత్త నిబంధన యజ్ఞం లేకుండా ఆరాధన లేదని వెల్లడిస్తుంది. అయితే మనమిప్పుడు ఆరాధనలో ఎద్దు, మేకలు బలి ఇవ్వనవసరం లేదు. ఆ అర్పణలన్నీ క్రీస్తు యజ్ఞానికి చిహ్నాలు మాత్రమే.

సీరియల్

10

# అత్యంత ప్రియమైన అమ్మ

## (దేవుని బలిష్టమైన చేతిలో దీనపాత్ర కీ.శే. శ్రీమతి వై.యస్. జయమ్మ)

### ఆచార్య వసంత్ జోసెఫ్

(శ్రీమతి జయమ్మకు చిన్ననాటి సోదర స్నేహితుడు)

సోదరి జయమ్మ నిస్సందేహంగా క్రీస్తును తన జీవితంలో కేంద్రంగా వుంచుకున్న వ్యక్తి. ఆమె అనుదిన జీవితం ప్రభువునందు ఆమె విశ్వాసాన్ని ప్రతిబింబింపజేసేది. చక్కని ఆదర్శవంతమైన మహిళ అని కూడా ఆమెతో సన్నిహితంగా వున్నవారు ఖచ్చితంగా చెప్పగలరు. పులివెందులలోని దక్షిణ ఇండియా సంఘం (సి.యస్.ఐ.) యొక్క స్త్రీల సహవాసానికి గొప్ప బలమైన స్తంభంగా వుండేది.

అన్నిటికి మించి శ్రీమతి జయమ్మ గొప్ప ప్రార్ధనా పరురాలు. అనుదినం బైబిలు చదవడం మరియు లేఖనాలు ధ్యానించడం ఆమెకు అలవాటు. అవసరతలో వున్న వారికి ఆమె సహాయం చేసే సమయంలో ఆమె నిరాడంబరత, దీనత్వం కనబడేవి. ఆమెకు ఏ విధమైన కులపట్టింపు వుండేది కాదు. శ్రీమతి జయమ్మ జీవితం ఆమె కుటుంబ ఐక్యతకు చిహ్నం. ఆమె జీవితం మన ప్రభువుకు గొప్ప సాక్ష్యం. ఆమెకు అసామాన్యమైన క్రైస్తవ జీవిత విలువలు ఉండేవి.

ఆమె భర్త కీ.శే. శ్రీ వై.యస్. రాజారెడ్డి తన భార్య శ్రీమతి జయమ్మ ఈ వాక్యాన్ని అనుసరించి ఉంటుందని చెప్తూ ఉండేవారు. "గుణవతియైన భార్య దొరుకుట అరుదు. అట్టిది ముత్యముకంటె అమూల్యమైనది. ఆమె పెనిమిటి ఆమెయందు నమ్మికయుంచును. అతని లాభప్రాప్తికి వెలితి కలుగదు. ఆమె తాను బ్రదుకు దినములన్నియు అతనికి మేలు చేయును గాని కీడేమియు చేయదు" (సామెతలు 31:10-12).

"యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును" సామెతలు 31:28-30. ఆమె భర్త, పిల్లలు ఆమె జీవితం ఈ బైబిలు వాక్యానికి అనుగుణంగా ఉండేదని అభినందించేవారు. ఏ క్రైస్తవుడైనా, క్రైస్తవురాలైనా ఈ ప్రాముఖ్యమైన ఆజ్ఞను నెరవేర్చాలి. "నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెననునదియే" మార్కు 12:31. శ్రీమతి జయమ్మ, మా తల్లిదండ్రులు కీ.శే. రెవ. మరియు శ్రీమతి సత్యాజోసఫ్), జయమ్మ తల్లి మరియమ్మ ఈ వాక్య ప్రకారం ప్రవర్తించారు. ప్రస్తుతం నాతోపాటు పులివెందుల వాస్తవ్యులు వెంకటరెడ్డి కుటుంబ సభ్యుల్లో అనేకులు ఈ వాక్యాను సారంగా జీవించడానికి శాయశక్తులా కృషిచేస్తున్నాము.

"కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" 1కొరిం.13:13 అనే విషయాన్ని శ్రీమతి జయమ్మ తన జీవితంలో ఋజువు చేసింది. దేవుని సృష్టి నిమిత్తం ప్రేమను అర్థం చేసుకొ నుటలో, ఆచరించుటలో ఆమె దీనత్వం కలిగి వుంది. జార్జి, రాజశేఖర్, వివేకం, విమల, సుధీకర్, రవీంద్రనాధ్ మరియు వారి కుటుంబాలు జయమ్మ తల్లి అని, అత్త అని, మామ్మ అని సాక్ష్యమిస్తున్నారు. ఇటువంటి వ్యక్తులుగల కుటుంబం అరుదు.

"ఆ స్వర్గ పంక్తిజేరి యానందమొందుచున్ యీ సంఘ మేసుగూడి విశ్రాంతి పొందును'' -ఎస్.జె.స్టోన్, 1939-1900.

### రెవ. ఎమ్. థియోఫిలస్

(డివిజనల్ మాజీ అధ్యక్షులు)

నేను పులివెందుల సి.యస్.ఐ. సంఘ డివిజన్‌లో 23 సంవత్సరములు పరిచర్య చేసి పదవీ విరమణ తరువాత సంఘ సభికుల ప్రేమనుబట్టి మరి మిక్కిలి వై.యస్. కుటుంబీకుల ప్రేమనుబట్టి, ప్రభువైన యేసుక్రీస్తు అపారమైన కృపనుబట్టి పులివెందుల పట్టణములో స్థిరపడి యున్నాను.

సంఘములో, స్త్రీల మైత్రిలో పెద్దామె శ్రీమతి వై.యస్. జయమ్మగారి స్త్రీల మైత్రిలో పాత్రను గురించి ఆమె క్రైస్తవ జీవితమును గురించి కొన్ని మాటలు వ్రాయుచున్నాను. క్రైస్తవ సంఘములో క్రైస్తవులు అనేకులు తమ అనుదిన జీవితానికి తాము పాటించే మత విశ్వాసమునకు ఏలాంటి సంబంధం లేనట్టుగా జీవిస్తుంటారు. వారి విశ్వాసం వారి జీవితాల్లో అంతర్భాగంగా వుండదు. అందునుబట్టి వారి జీవితాలు అర్ధవంతంగా, ఫలవంతంగా, ఆదర్శవంతంగా వుండవు. అవి అందరికి స్ఫూర్తిదాయకం కావు. పెద్దామె యేసునందలి విశ్వాసముంచి, ఆయన సందేశాలకు మరియు ఆమె అనుదిన

జీవితానికి చాల దగ్గర సంబంధము కలిగి జీవించింది. అందునుబట్టి ఆమె అనేకులకు స్ఫూర్తి నిచ్చింది.

పెద్దామె జయమ్మగారు యేసుక్రస్తును కలిగిన బలమైన విశ్వాసి. పరిశుద్ధ బైబిలు గ్రంథమును పఠించిన, ధ్యానించిన, అనుసరించిన వ్యక్తి. ఆమె ఆత్మయందు జీవించిన వ్యక్తి. ఆత్మఫలమైన ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహముగల భక్తిపరురాలు. ఆమె విశ్వాసం ఆమె కుటుంబానికి మూలం. అమ్మ ప్రార్ధనలు ఆమె కుటుంబముపై దైవాశీస్సులను వర్షింపజేశాయి. తన సంతానానికి ఆమె దేవుని వరం, కొండంత అండ. ఆమె ప్రేమ వారికి అమృతమయం. ఆమె సంతానానికంతటికి ఆమెకు సమానమైన వారుగానీ మిత్రులుగానీ లేరు. ఆమె ధన్యజీవి.

పెద్దామె సానుభూతి కులాతీతమైనది. ఆమె అందరి క్షేమం కోరే వ్యక్తి. గురువులను దైవసేవకులను ప్రేమించి గొప్పగా, దండిగా సహాయం చేసేది. నన్ను నా భార్య క్యాతరిన్‌ను, మా పిల్లలైన గీతను, పీటర్‌ను బహుగా ప్రేమించి మేము ఊహించలేనంత సహాయం మా కుటుంబానికి చేసింది. మమ్ములను గురించి బాధపడేది. ఆమెను మేము మరువలేము. ఆమెనుబట్టి దేవునికి స్తోత్రాలు చెల్లించాము. ఆమె సంతానం కొరకు ప్రార్థిస్తున్నాము.

యేసుక్రీస్తునందలి విశ్వాసమునుబట్టి ఆమెకు నిత్యజీవమున్నదని నేను నమ్ముచున్నాను. అక్షయమైన దేవుని గుడారములో చిరకాలము ఆమె నివసిస్తుంది. దేవుని సన్నిధిలో ఆమె ప్రార్థనలు ఆమె సంతానానికి ఎల్లప్పుడు వుండునన్నది నా విశ్వాసం. దేవుడు ఆమె ఆత్మకు నిత్యశాంతి, నిత్యవెలుగు ప్రసాదించునుగాక. ఆమేన్.

## శ్రీ ఎం. రామసుబ్బన్న

(16 సం॥లు శ్రీమతి జయమ్మతో పరిచయం వున్న వ్యక్తి)

సర్వశక్తిగల దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. అతనికి సాటియైన సహకారిగా వుండుటకు స్త్రీని సృజించెను. స్త్రీ సాటియైన సహకారియేగాని పోటీయైన సహకారి కాదు. స్త్రీ సహకారియేగాని అధికారి కాదు. ప్రతి గొప్ప వ్యక్తి వెనుక ఒక స్త్రీ వుంటుంది. స్త్రీ తన జీవితములో ఒక కుమార్తెగా, కోడలుగా, భార్యగా, తల్లిగా, అత్తగా, అమ్మమ్మగా వివిధ రకాల బాధ్యతలు నిర్వర్తించవలసి వుంది.

వీటన్నిటి కంటె మిక్కుటముగా దేవుని కుమార్తెగా దైవభక్తితో, సద్గుణశీలియై వినయ విధేయతలతో కొనియాడ బడుచు దేవుని ఇంటికి, తన యింటికి ఎనలేని ఖ్యాతిని తీసుకొని రావలసిన బాధ్యత కూడ ఆమె మీద వున్నది. ఈ సందర్భంగా ఒక ఆదర్శ మహిళగా, ఆత్మీయురాలిగా అందరి మన్ననలు పొందిన దైవజనురాలైన శ్రీమతి వై.యస్. జయమ్మ రాజరెడ్డిగారిని గురించి సాక్ష్యమిచ్చుటకు ఎంతగానో సంతోషించుచున్నాను.

మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి తల్లిగారైన శ్రీమతి జయమ్మగారితో 1991వ సంవత్సరము నుండి నాకు పరిచయము. ఆమెతో పరిచయము దేవుడు నాకిచ్చిన గొప్ప ధన్యతగా భావించుచున్నాను. శ్రీమతి వై.యస్. జయమ్మగారు ఒక అసమానమైన వ్యక్తిగా, ఆదర్శ మహిళగా పులివెందులలో అందరికి సుపరిచితురాలు. ఆమెను గురించి తెలియనివారు వుండరని చెప్పుటలో అతిశయోక్తి లేదు. దేవుడు ప్రసాదించిన జీవితమును ప్రభువైన యేసుక్రీస్తుకు సమర్పించుకోవడమే గాక, వాక్యానుసారంగా మాదిరికరమైన రీతిలో జీవించిన ఆత్మీయురాలు. ఆమె జీవితము ఒక సంచార పరిశుద్ధ గ్రంథము. అనేకమంది ఆమె జీవితము చూచి వాక్యము లేకుండానే ప్రభువును అంగీకరించినవారు పులివెందులలో వున్నారు. ఆమె క్రీస్తు మనస్సు కలిగి జీవించిన ధన్యురాలు.

ఆమె చేతిలో బైబిలు లేకుండ ఆమెను ఊహించలేము. మానవత్వమే ఆమె మతము. వాక్య ధ్యానము ఆమె జీవనము. ప్రార్థనయే ఆమె ఊపిరి. ఆతిధ్యమివ్వడమే ఆమె అలవాటు. అవసరతలో వున్న వారికి సహాయం చేయటం, క్షమించి ప్రేమించటం ఆమె స్వభావం. తన యింటిని జ్ఞానముతో కట్టుకొనిన ప్రార్థనాపరురాలు. తన పిల్లల జీవితాల్లో బైబిలు కథలు, వాక్యాలతో క్రీస్తును గూర్చిన పునాది ఆమె వేసింది. దేవుడు ఆమెకు బహుమానముగా ప్రసాదించిన ఐదుగురు కుమారులను, ఏకైక కుమార్తె శ్రీమతి విమలమ్మగారిని క్రైస్తవ విలువలతో పెంచిన తల్లి.

(సశేషం)

# మదర్ తెరీసా

అప్పుడు ఫాదర్ ఒక్కొక్క సిస్టర్‌తో నాకియ్యబడిన అధికారంతో మీరు చేసిన ప్రమాణాన్ని స్వీకరిస్తున్నారు. ప్రభువు చూపిన సిలువమార్గంలో మీ సేవ కొనసాగించు టకు దేవుడు సహాయము చేయును గాక. ఆ తరువాత అయిదుగురు సిస్టర్స్ క్రీస్తు బల్లలో పాల్గొనుటకు ముందుకు వచ్చారు. గలతీయులకు వ్రాసిన పత్రిక 2:20 వాక్య ప్రకారము నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు అనే పరిశుద్ధుడైన పౌలు చెప్పిన మాటల్ని పాటగా పాడుచుండగా అయిదుగురు సిస్టర్స్ ప్రభువు బల్లలో పాలుపొందియున్నారు. ఈ విధంగా మొదటి అయిదుగురు సిస్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ ప్రార్ధన కూటము ముగిసినది. మదర్ తెరీసా దేవునికి కృతజ్ఞతలు చెల్లించెను.

ఆ తరువాత మదర్‌తెరీసాకు ఒక హాలును ప్రార్ధనా మందిరముగా ఏర్పాటు చేయబడింది. అనిదులో బెంచీలు, కుర్చీలు లేవు. అందరూ క్రిందనే మోకరించి ప్రార్ధనలో పాల్గొనేవారు. ఫాదర్ హెన్రీ ప్రతిరోజు ఉదయం ప్రార్ధన నడిపించేవారు. క్రొత్తగా చేరే అమ్మాయిలను యాస్పరెంట్‌గా చేర్చుకొనేవారు. ఆరునెలలు పేదలతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనిన తరువాత వారిని పాస్ట్యులెంట్స్‌గా తీసుకొని ఆధ్యాత్మిక శిక్షణగా తరగతులు నిర్వర్తించేవారు. ఒక సంవత్సరం తరువాత వీనిని నోవిసెస్‌గా నియమించి గురు, ఆదివారాల్లో పేదల సేవ చేయించేవారు. మిగిలిన రోజుల్లో కఠినమైన ఆత్మీయ శిక్షణ తర్ఫీదులో ఉంచబడతారు. ఎవరైనా అశ్రద్ధగా, అవిధేయంగా వుంటే సరిచేసి దేవుని వాక్యప్రకారము వారిని ప్రోత్సహించి విధేయులుగా, దేవుని ప్రేమకు పాత్రులగు నట్లు మదర్ తెరీసా జాగ్రత్త వహించేవారు. అనేకమంది క్రైస్తవ విశ్వాస వీరుల సేవా కార్యక్రమాల్ని చెప్పి వారిని ఉత్తేజపరిచే వారు. ఫాదర్ హెన్రీగారికి దేవుడిచ్చిన వరము ఈ సిస్టర్స్‌ను తగిన రీతిలో శిక్షణనిచ్చే నైపుణ్యము. రెండవ సంవత్సరము ఈ నోవిసెస్ సిస్టర్స్ కూడా వాగ్దానాలు తీసుకున్న ప్రొఫెస్డ్ సిస్టర్స్‌తో పేదల సేవలో పాల్గొనేవారు. వీరంతా గురువారాల్లో పిక్నిక్‌కు కూడా వెళ్ళేవారు. లేకుంటే మదర్ హౌస్‌ను శుభ్రం చేసి బాగు చేసుకునేవారు. పాటలు నేర్చుకునేవారు.

పరిశుద్ధత పాటించవలసిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపైన ఉన్నది. పరిశుద్ధతను దేవుని ద్వారా పొంది ఆచరిస్తూ మనము చేయు క్రియలన్నీ దేవుని వైపే ఉండాలని మదర్ తెరీసా అంటారు. మనము ఎక్కడ ఉన్నా, ఏమి చేసినా, మన పొరుగువారికి సేవ చేయుట ద్వారా క్రీస్తు ప్రభువుకు సేవ చేసిన వారిమవుతామని తన సిస్టర్స్‌కు బోధించే వారు. డబ్బు ప్రభువు ప్రేమను వ్యాప్తి చేయడానికి ఉపయోగ పడాలని, ప్రభువు ఆకలి పట్టెడు మెతుకులు కొరకు కాదుగాని, ప్రేమానురాగాల కోసం ప్రభువు దాహార్తి గొనియున్నాడు. నీ వారితో నీవు నవ్వుతూ వుంటూ, బాధలో వున్న వారితో కొంత సమయం గడిపి, వారికి ఉపశమనం కలిగించే సహాయం చేయాలి. ఇవన్నీ చిన్న పనులు కావచ్చుగాని అది దేవుని ప్రేమకు గట్టి పునాదులవుతాయి. మీరు ఎక్కడో మురికి వాడలకు వెళ్ళి అక్కడున్న పేదరికాన్ని రూపుమాపే ప్రయత్నం చేయనవసరం లేదు. నీ కుటుంబంలోనే ఎవరో ఒకరు ప్రేమించబడుట లేదనే భావనతో కుమిలిపోతున్న పేద వారుంటారు. అలాగే నీ పొరుగు వారు కూడా. వారికి మీ ప్రేమను పంచండి. పొరుగు వానిని ప్రేమించమని యేసు ప్రభువు చెప్పాడు. మీ పొరుగింట్లో ఎవరున్నారో మీకు తెలుసా? వారి పేరేమిటో, వారు చేసే పనేమిటో మీకు తెలుసా? మనం ఒకరికోసం ఒకరున్నాం. ఆ సంగతి మర్చిపోవడం వల్లనే ప్రపంచంలో ఇంత అశాంతి. కొత్తవారైతేనేమి, ఎదురు పడినపుడు పలకరింపుగా చిరునవ్వునైనా అందించలేమా? ప్రతి మనిషిలోను యేసయ్య ఉన్నాడు. యేసయ్య ఎదురుపడితే ముఖావంగా తప్పుకుని వెళ్ళగలమా? చిరునవ్వు ఒక ప్రేమ కానుక. మీరొచ్చే దారిలో ఎవరూ నిరాదరణకు, అలక్ష్యానికి గురికాకూడదు. అలజడికి లోను కాకూడదు. చుట్టూ ఇంత ప్రపంచం ఉంటే ఏమీ పట్టనట్లు ఎలా ఉంటాం? ఎవరికి ఎవరూ ఏమీ కామన్న భావన అన్నిటికన్నా ప్రాణాంతకమైన అనారోగ్యం. తల్లే తన కడుపులోని బిడ్డను చంపుకోవడం

లాంటిది. మనిషిపై మనిషి మమకారం పెంచుకోవాలి. మనిషిలో దేవుడిని అన్వేషించాలి. అసహనంలో, అల్లర్లలో, అస్థిరత్వంలో, ధ్వని కాలుష్యాలలో భగవత్ స్వరూపాన్ని దర్శించలేం. నిశ్శబ్ద ప్రియుడాయన. ప్రకృతిని చూడండి. చెట్లు, పూలు, గడ్డి ఎంత ఘనంగా ఎదుగుతాయో. తలెత్తి నక్షత్రాలను చూడండి, సూర్యచంద్రులను చూడండి. వాటి భ్రమణం ఎంత నిశ్శబ్దంగా ఉంటుందో. ఆత్మలను స్పృశించాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. మనసు ధ్యానమందిరం కావాలి. ప్రపంచ శాంతి కోసం ప్రతిఒక్కరు బాధ్యత తీసుకోవాలి. మన ఒక్కరి వల్ల ఏమౌతుందని ఆలోచించకపోతే ఆ మేరకు సముద్రం తగ్గుతుంది. ప్రయత్నం ఏదీ వృధా కాదు. చిన్న ప్రయత్నాల్లో నమ్మకం కోల్పోతుంది. మన శక్తి వాటిలోంచే విస్తరిస్తుంది. భూగోళానికి దేవుడు రాసే ప్రేమలేఖలో అక్షరాల మౌదాం రండి. మదర్ తెరీసా ఒక్క వాక్యం చెప్తే వేరేవాళ్ళు అర్ధగంట బోధ చేసినంత సమానం.

మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను (లేవీయకాండము 19:2). మనము ప్రతి ఒక్కరిని పరిశుద్ధత వైపు నడిపించడానికి సహాయపడే వారిగా ఉండాలని మదర్ తెరీసా చెబుతారు. ప్రతి ఒక్కరు పరిశుద్ధతతో నుండుటకు పిలువబడి, దానిలో పరిపూర్ణత సాధించుటకు పాటుపడాలి. మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మనమును పరిపూర్ణులుగా ఉండబద్ధులము (మత్తయి 5:48). మదర్ తెరీసాకు ప్రీస్ట్ అంటే నిజముగా మరొక క్రీస్తే. ఈనాటి ప్రపంచంలో అద్దంలో యేసుప్రభువును మనతో ఉండేట్లు చేసేవాడే ప్రీస్ట్. దేవుని యొక్క ప్రేమను ప్రపంచానికి చూపించే సజీవ వెలుగు. తండ్రి యొక్క చిత్తానుసారము, పూర్తిగా కుమారునితో వుండి పరిశుద్ధాత్మ నడిపింపుతో నడుచుకొని క్రీస్తు ప్రభువు యొక్క స్థానంలో మరో క్రీస్తుగా ఉన్నవారే ఈనాటి ప్రీస్ట్. పరిశుద్ధత అనేది వారికి ప్రత్యేకమేమీ కాదు. పరిశుద్ధత అనేది ప్రీస్ట్ చేసే కొలువైయున్నది. తండ్రియైన దేవుడు ప్రీస్టు జీవితములో క్రీస్తును కనబరచి ఆయన జీవితము ద్వారా ప్రేమను వ్యాపింపజేస్తాడు. పరిశుద్ధమైన ప్రీస్టులు ఉండుట వలన మదర్ తెరీసా, సిస్టర్స్ కూడా పరిశుద్ధతతో ప్రజలకు పరిశుద్ధమైన సేవ చేస్తారని చెబుతారు. ప్రతీ చోట ప్రజలు దేవుని తెలుసుకోవాలనే తృష్ణ మరియు దేవుని పరలోక జ్ఞానము ప్రీస్టు ద్వారా తీరుతుంది. ప్రీస్టు లేరంటే ఆరాధన లేదు, క్రీస్తు బల్లలో పాలుపంపులుండవు. అందువలన మదర్ తెరీసా తనకు మంచి ప్రీస్ట్‌లను ప్రసాదించమని ప్రార్థించేవారు.

మదర్ తెరీసా నన్‌గా తన స్వంత అనుభవం క్రొత్తగా చేరిన నన్స్‌కు శిక్షణనిచ్చుటలో ఉపయోగపడేది. క్రీస్తు ప్రభువుకు పెళ్ళికియ్యబడిన వధువులు. పరమాత్ముని భార్యగా ఎంతో హుందాగా, పరిశుద్ధంగా లోబడి ఎంతో బాధ్యతాయుతంగా జీవితాన్ని గడపాలని బోధించేవారు. వినయము, విధేయతతో పరిశుద్ధతను సాధించవచ్చని మదర్ తెరీసా బోధించేవారు. కన్యకయైన మరియ ప్రభువు దాసురాలిగా తన హృదయం వినయ విధేయతలతో నిండినదై సృష్టికర్తను గర్భం దాల్చేంత పవిత్రంగా వుండి దేవునిచే ఎన్నుకోబడింది. దేవుని కార్యము తెలుసుకొనినదై, వెంటనే లోబడి దేవుని మాట చొప్పున జరుగునుగాక అని మరియ తన వినయ విధేయతలను చాటుకుంది. మదర్ తెరీసా కన్య మరియం గురించి తన హృదయాంతరములోని ప్రేమాభిమానాన్ని ఎంతో గొప్పగా వివరించేది. కన్యకయైన మరియ ఆశ్చర్య రీతిగా దేవుని కృపనొందినదై, దేవుని అద్వితీయ కుమారుని తన గర్భమందు ధరించినది. ఆమె దేవాది దేవునికి తల్లి కాబోవుచు, తన బంధువురాలలైన ఎలీసబెతుకు ఉపచారము చేయుటకు ఆనందముగా తనను తాను తగ్గించుకొని వెళ్ళినది. అపుడు సర్వమానవాళికి రక్షకుడు ఆమె గర్భమందుండినందున ఎలీసబెతు గర్భములోని శిశువు గంతులు వేసెనని, అదే ఆనందము, సంతోషము తీసుకొని వెళ్ళుటకు సిస్టర్స్ పిలుబడినారని, రక్షకుని ప్రేమ సర్వమానవాళికి తెలుపుచు, దేవుడు తనను తాను తగ్గించుకొని మన మధ్య పుట్టిన విధానాన్ని తెలుపుట ఎంత మంచి పిలుపు, ఆధిక్యత, సంతోషము యేసుప్రభువు తెలియని వారికి ఆయన ప్రేమను రుచి చూపించి, ఆయనను ఘనపరచి, ఆరాధించునట్లు చేయుట ఎంత భాగ్యము. ప్రభువైన యేసు విధేయతను చూస్తే శిలువపై మరణము పొందునంతటి విధేయత ఆయన చూపిన విధానము సిస్టర్స్ మరువకూడదని బోధించేవాడు. యేసుప్రభువుకు దగ్గరగుటకు ప్రార్థన ద్వారా మరియు దేవుడిచ్చు కృపను అంగీకరించి వినయ విధేయతలను ప్రదర్శించుటలోనే సాధ్యమని చెప్పేవారు. ఎంతమంచి అనుభవము పంచుకోవడము గదా.

# విశ్వాసంలో ఓ మెట్టు



"రెండువేలు ఇవ్వండి" అన్నాడు. "నా దగ్గర రెండు వందలు కూడా లేవు. ఎక్కడా తేలేను కూడా" అన్నాడు సామ్యేలు. "నన్ను ఇవ్వమంటారా, తర్వాత నాకు ఇవ్వండి" అన్నాడు. సామ్యేలుకు సంగతి అర్ధమయింది. "నేను ఒక్క రూపాయి కూడా ఇవ్వను" అన్నాడు సామ్యేలు. ఇంతలో సబ్ఇన్స్పెక్టర్ వచ్చి, ఒక కానిస్టేబుల్ని పిలిచి "ఇతనిని సెల్లో వెయ్యండి" అన్నాడు. సామ్యేలుని ఒక సెల్లోనికి వెళ్ళమని తలుపు వేశారు. లోపల ముగ్గురు రౌడీలవంటి ఆకారాలు కలిగిన వారున్నారు. సెల్ చాలా చిన్నది. లోపలికి వెళ్ళిన సామ్యేలు ఆ ముగ్గురు ఎదురుగా గోడకానుకొని పాదాల మీద కూర్చున్నాడు.

ఇరవై సంవత్సరాల క్రితం సామ్యేలు ఇంటికి మినిస్టర్లు, అధికారులు భోజనానికి, మీటింగులకు వస్తే పోలీసు డిపార్టుమెంటులో సబ్ఇన్స్పెక్టరు కేడరు వారు ఎంతో మర్యాదగా విలువగా చూసేవారు. బజారులో కారులో వెళ్తుంటే ట్రాఫిక్ పోలీసులు సెల్యూట్ చేసేవారు. ఈ సెల్లో కూర్చున్న ఎందరో అభాగ్యుల మొర విని సామ్యేలు ఫోన్ చేసి విడిపించేవాడు. ఈ రోజు తనే –చెయ్యని తప్పు చెయ్యకుండానే సెల్లో ఉన్నాడు.

జీవితంలో పోలీస్స్టేషన్లో సెల్లో కూర్చోవటం కూడా ఒక అనుభవమే కదా! అనుకుంటూ నవ్వేడు. సామ్యేలు ఎదురుగా కూర్చున్న వ్యక్తి "మీ చేతి వాచ్, చొక్కా, ప్యాంటు తీయండి" అన్నాడు. "ఎందుకు?" అన్నాడు సామ్యేలు. "ఇప్పుడు యస్సైగారు మిమ్మల్ని కొడతాడు" అన్నాడు. సామ్యేలు మరలా నవ్వేడు. తన సీట్లో కూర్చున్న యస్సై రైటర్కి ఏదో చెప్తుంటే రైటర్ టైపు చేస్తున్నాడు.

అరగంట తర్వాత ఒక కానిస్టేబుల్ ఆ టైపు చేసిన కాగితాలు తీసుకొని సామ్యేలును బయటకి పిలిచాడు. అతను ఒక లూనా బండి మీద సామ్యేలును ఎక్కించుకొని బయలుదేరాడు. దారిలో "ఏమండీ, మీరు గవర్నమెంటు ఉద్యోగి, నేనూ గవర్నమెంటు ఉద్యోగిని" అంటూ దారిలో మజ్జిగ అమ్మే చోటికి తీసుకొని వెళ్ళి "అయిదారు గ్లాసులు మజ్జిగ త్రాగండి" అన్నాడు. "ఎందుకు?" అన్నాడు సామ్యేలు. "మీకు ఆల్కాహాలు టెస్టు వ్రాశాడు. మిమ్మల్ని గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకొని వెళ్తున్నాను. వాళ్ళు మిమ్మల్ని పరీక్షించి రిపోర్టు వ్రాస్తారు" అన్నాడు.

"నా దగ్గర ఆల్కాహాలు వాసన వస్తుందా?" అన్నాడు సామ్యేలు. "రావటం లేదు కాని, రాత్రి మీరు త్రాగివుంటే టెస్టులో తెలుస్తుంది కదా!" అన్నాడు. "ఏమీ అవసరం లేదు, దారిలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీసు వద్ద ఆపు" అన్నాడు.

బండి దిగి నేరుగా సర్కిల్ ఇన్స్పెక్టరు వద్దకు వెళ్ళి కుర్చీ దగ్గరకు లాక్కుని కూర్చుని ఆయనతో మాట్లాడుతున్న సామ్యేలును చూసి సామ్యేలుతో ప్రేమగా మాట్లాడిన కానిస్టేబుల్ ఆశ్చర్యపోయాడు. చాలాకాలంగా చాల ప్రేమగా మంచి స్నేహితుడుగా వున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోనులో సామ్యేలు మీద కేసు వ్రాసిన యస్సైతో మాట్లాడే పద్ధతితో సామ్యేలు ఏమీ సంతృప్తి పడలేదు. పైపెచ్చు పోలీసు స్నేహమంటే ఏమిటో అర్ధమయింది.

ఇప్పటికి ఎనిమిది సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ కనిగిరి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీసులంతా కనిగిరి బందోబస్తుకి వచ్చారా? అనిపించే టంతమంది పోలీసులు కనిగిరిలో దిగారు. వారిలో సామ్యేలు యొక్క మంచి స్నేహితుడు కందుకూరు నుండి కనిగిరి వచ్చాడు. సామ్యేలుతో కలిసి నడుస్తూ కొంతదూరం వెళ్ళి "మరలా వెనక్కు వెళ్దాము రా, ఇక్కడ యస్సై నా శిష్యుడే" అన్నాడు. ఇద్దరు వెనక్కు వస్తుంటే ఆగిపోయాడు. "ఏమిటి ఆగావు?" అని అడిగాడు సామ్యేలు. "నీకు పోలీసులతో పరిచయాలు ఎందుకులే, పోలీసులతో స్నేహం, పరిచయం అంత మంచిది కాదు" అన్నాడు ఆ పోలీసు స్నేహితుడు.

ఇప్పుడు మంచి స్నేహితుడు అనుకున్నా సర్కిల్ ఇన్స్పెక్టర్ తనకంటే తక్కువ కేడర్లో ఉన్న సబ్ఇన్స్పెక్టర్తో మాట్లాడే పద్ధతి చూసి 'నేను మోసపోయాను' అనుకున్నాడే కాని తన జీవితంలో దేవుని ప్రణాళిక ఏదో నెరవేరబోతుంది అని అనుకోలేదు. సామ్యేలు అక్కడ నుండి లేచి బయటవున్న కానిస్టేబుల్ దగ్గరికి వచ్చి "హాస్పిటల్కి వెళ్దాం పద" అన్నాడు.

అప్పుడు మొదటిసారిగా ఆ కానిస్టేబుల్ "సార్" అని

"సర్కిల్‌తో మీకంత స్నేహం వుంటే హాస్పిటల్‌కి ఎందుకు సార్" అన్నాడు. "ఆ సంగతి చెప్పాల్సింది ఆ సర్కిల్ కదా" అని బయలుదేరాడు.

హాస్పిటల్లో డ్యూటీలో గోపాలరెడ్డి డాక్టరుగారు ఉన్నారు. తన మెడికల్ ఫీల్డు అనుభవంలో క్యారెక్టర్ కలిగి నిజాయితీ పరుడు, సౌమ్యుడు, దేవునికి భయపడే డాక్టర్లను వ్రేళ్ళమీద లెక్కవేస్తే ఇంకా కొన్ని వ్రేళ్ళు మిగిలిపోతాయి. సామ్యేలుని ఆ సమయంలో డాక్టరు గోపాలరెడ్డిని దేవుడు అక్కడ వుంచాడు. ఆయన ఏ టెస్టు చేయకుండా కానిస్టేబుల్ తెచ్చిన కాగితాలు పూర్తి చేసి అతనికిచ్చి మీ యస్సై కివ్వండి అన్నాడు.

స్వర్ణ సుందరంగారు చాలా తెలివైనవాడు. ఒంగోలు హైస్కూలు టీచర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు ముగ్గురు తమ్ముళ్ళు. క్లౌపేటలో సామ్యేలు వున్న వీధిలోనే నివశించేవారు. ఆఖరి తమ్ముడు త్యాగరాజు సామ్యేలు కన్నా ఇరవై సంవత్సరాలు చిన్నవాడు. తనకు ఊహ తెలిసిన నాటనుండి ప్రేమించేవాడు.

ప్రతి నెలలో ఏదో ఒక ముఖ్యమైన సందర్భములలో సామ్యేలు త్యాగరాజు పాలుపంచుకొనేవారు. చాలా ఊర్లకి సామ్యేలుతో ప్రయాణాలు చేసేవాడు. పాతిక సంవత్సరాల వయస్సులోనే యాభై సంవత్సరాల లోకానుభవం కలిగి వుండేవాడు. కస్తూరి అనే స్టాఫ్‌నర్స్‌ను వివాహం చేసుకొని అద్దంకిలో కాపురం పెట్టి. అక్కడే ఒక వార్డుకు కౌన్సిలర్ అయ్యాడు. చాలా పలుకుబడి సంపాదించాడు. నెలకి నాలుగుసార్లయినా ఒంగోలు వచ్చేవాడు. సామ్యేలును చూడందే అద్దంకి వెళ్ళేవాడు కాదు. సామ్యేలు ఒంగోలులో ఉద్యోగం చేసేటప్పుడు అనేకసార్లు అంబులెన్సులో గుంటూరు మద్రాసు తోడు వచ్చాడు. త్యాగరాజుకు ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నాడు.

సామ్యేలు యాక్సిడెంటు కేసులో ఉన్నాడని విని అతనికి ఎవరో ఫోను చేస్తే ఆగమేఘాల మీద ఒంగోలు వచ్చాడు. అప్పటికే టూటౌన్ యస్సై సామ్యేలు మీద కేసు వ్రాశాడు. సామ్యేలును ఆల్కాహాలు టెస్టుకు గవర్నమెంటు హాస్పిటల్‌కి పంపించిన సమయంలో త్యాగరాజు టూటౌన్‌లో వున్న స్టాఫ్‌తో సామ్యేలు యొక్క పూర్వాపరాలు స్పష్టంగా చెప్పాడు. అప్పుడు యస్సై స్టేషన్‌లో లేడు.

గవర్నమెంటు హాస్పిటల్లో నుండి తిరిగి వచ్చిన సామ్యేలుకు ఈసారి సెల్‌లోకి పంపించకుండా బయట కుర్చీలో కూర్చోబెట్టి మర్యాద చేశారు. త్యాగరాజు స్టేషన్‌లో లేడు. యస్సై ఇంటికి వెళ్ళాడు. ఒక గంట తర్వాత డేవిడ్‌రాజుతో కలిసి యస్సై ఇంటికి వెళ్ళి వచ్చి జామీను కాగితాల మీద సంతకం చేసి సామ్యేలును ఇంటికి తీసికొని వెళ్ళారు.

తర్వాత నెల రోజులకు కోర్టు నుండి కాగితాలు వచ్చాయి. ఆ కాగితాలు తీసికొని వేమూరి ఆంజనేయులు అనే లాయరు తనతోపాటు లయన్స్‌క్లబ్ స్థాపకుడు, చాలా వయస్సున్నవాడు కోర్టు సమన్సు ఆయన చేతికిచ్చి సంగతి సందర్భం ఆయనకు పూర్తిగా వివరించాడు. అయితే "కోర్టులో ఒక్క అబద్ధం కూడ చెప్పకుండా వాదించాలి" అని లాయరుతో చెప్పాడు. "అదేంటి లాయరు చెప్పినట్లు మీరు చెయ్యాలా? మీరు చెప్పినట్లు లాయరు చెయ్యాలా?" అన్నాడు లాయరు నవ్వుతూ. "అది కాదండి ఈ న్యాయాధిపతి కంటే గొప్ప న్యాయాధిపతి ఉన్నాడు సార్. ఆయన చూస్తుంటాడే" అన్నాడు సామ్యేలు. "ఏమోలే కానియ్" అని అన్నాడు లాయరు.

1992 జనవరి 11న సామ్యేలు హాస్పిటల్‌కు లీవు లెటర్ పంపించాడు. తన కుడికాలు మణికట్టు దగ్గర వాపు వచ్చి నెప్పిగా వుందని పదిరోజులు సెలవు కావాలని వ్రాశాడు. మళ్ళీ పదిరోజుల తర్వాత ఎడమ కన్నుకు శుక్లం వచ్చింది, కుడికాలు ఎముక క్షయ వ్యాధి సోకింది కనుక తనకు పదవీ విరమణ (రిటైర్‌మెంట్ ఆన్ మెడికల్ గ్రౌండ్స్) కల్పించమని వ్రాశాడు. అయితే హాస్పిటల్ సూపరింటెండెంట్ మాత్రం అసలు బోన్ టి.బి. అనే దబ్బు లేదని అన్నాడు. సామ్యేలుకు ఆశ్చర్యం వేసింది.

--------

1955లో సామ్యేలుకు కుడికాలు గిలక దగ్గర వాపు వచ్చింది. నడుస్తుంటే ఏమి నెప్పి ఉండేది కాదుగాని పరుగెత్తాలంటే కాలు వచ్చేది కాదు. క్లౌ మెమోరియల్ హాస్పిటల్లో పరీక్ష చేసి కాలుకు పిండికట్టు వేశారు. ఒక నెలరోజుల తర్వాత కట్టు విప్పదీస్తే ఒక్కరోజులోనే కాలు విపరీతంగా వాసిపోయింది. నేలమీద కాలు మోపలేనంత నెప్పి అసలు ఒక అడుగు కూడ వేయలేకపోయాడు. మరలా మిషన్ హాస్పిటల్లో చేర్చారు. పదకొండు నెలలు హాస్పిటల్లో వుండి ఎంతోమంది విదేశీ డాక్టర్లు పరీక్ష చేశారు. సామ్యేలు కుడికాలు పైకి లేపి ఎడమకాలు మీద కర్రసాయంతో గెంతుతూ నడిచేవాడు. వ్యాధి ఎవరికీ అర్థం కాలేదు.

క్విజ్ **50**

# జనవరి నెల ప్రశ్న ?

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. జన్మించిన తరువాత బాలయేసుకు పేరు ఎన్ని రోజులకు, ఏ ఊరిలో పెట్టారు?**

**2. బాలయేసును యెరూషలేము దేవాలయములో ప్రతిష్ఠించుటకు ధర్మశాస్త్ర ప్రకారము సుమారు ఎన్ని రోజులకు అక్కడికి వెళ్ళారు?**

**లూకా సువార్త 1,2 అధ్యాయములు ఆధారముగా**

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| రెవ. డా॥ శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ హుస్సేనయ్య | బెస్తవారిపేట | 1000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాద్ | 1000 |
| అపో. ఎబినెజరు | హైదరాబాద్ | 1000 |
| రెవ. డా॥ కె. జోసఫ్ | ఒంగోలు | 1000 |
| శ్రీ సర్వోత్తమ్ | కడప | 500 |
| శ్రీ శ్యాంసన్ | బిట్రగుంట | 200 |
| శ్రీమతి నీలిమ | కావలి | 200 |
| పాస్టర్ థియోఫిలాస్ | పులివెందుల | 200 |
| శ్రీమతి జయమ్మ | కావలి | 200 |

**డిసెంబర్ నెల ప్రశ్నలకు జవాబులు :**

| **జవాబు:** | | | 1సమూయేలు |
|---|---|---|---|
| 1. | ఏలీ | - | 4:18 |
| 2. | సమూయేలు | - | 7:15 |
| 3. | యోవేలు | - | 8:2 |
| 4. | అబీయా | - | 8:3 |
| 5. | యెరుబ్బయలు | - | 12:11 |
| 6. | బెదాను | - | 12:11 |
| 7. | యెఫ్తా | - | 12:11 |
| 8. | యెహోవా | - | 24:15 |

**సరియైన జవాబు వ్రాసిన వారు :**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి, హైదరాబాదు**
**శ్రీమతి పి.జె. సత్యవాణి, తెనాలి**
**ప్రయత్నించిన వారు :**
**శ్రీమతి జి. అన్నమ్మదానియేల్, నర్సరావుపేట**

**చందా పంపదలచిన వారు :**
మా యొక్క బ్యాంక్ (S.B.I.) ఆన్‌లైన్ అకౌంట్ ద్వారా పంపవచ్చును.

నెం. **10957294362**
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఒంగోలు
కె. సామ్యేల్ రాజేంద్ర

## గొప్ప ఆహ్వానము

ప్రతినెల రెండవ శుక్రవారము రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు

## సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును.

స్థలము : యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రెయర్ హాల్ దగ్గర, ప్రార్థన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు - 523 001

మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్థనలు చేయబడును

రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.

# ఇది పరిశుద్ధాత్మయేనా లేక కర్ణపిశాచా?

**(బైబిల్ ఉపదేశిని - డేవిడ్ మీంగ్స్, చెన్నై)**

**పరిశుద్ధాత్మకు "కర్ణపిశాచి"కి మధ్య భేదాన్ని చెప్పడం ఎలా?**

మనుష్యుల ఆత్మలకోసం ఆత్మలలోకం పోరాడుతున్నట్టు పాత క్రొత్త నిబంధనలు రెండిటిలోనూ చూశాం! ఒకటి పరిశుద్ధమైనది. ఒకటి కానిది! ఒకటి మనల్ని పవిత్రపరుస్తుంది. ఒకటి మనల్ని వెఱ్ఱివారిని చేస్తుంది. ఈ అంశంపై అధ్యయనం చేయవలసింది ఎంతో ఉన్నందున్న దానిని ఒక్క పత్రికలో మేము యివ్వలేము. అంతేకాదు, ఒక్క వర్తమానంలోనూ దానిని యివ్వలేము. అందుచేత దానిని నాలుగు వర్తమానాల్లో యిచ్చాము, మరియు మొదటి రెండు భాగాలను ఈ సంచికలోనూ తక్కిన రెండు భాగాలను తదుపరి సంచికలోనూ చూద్దాం.

మొదటిగా ఒక యధార్ధగాధ చెబుతాను. ఈ అంశంపై కొన్ని కొత్త సంగతులు నేర్చుకోవడం నేనిలాగే ప్రారంభించాను. దీని తరువాత నిజమైన పరిశుద్ధాత్మ యొక్క చారిత్రక కార్యాన్ని తెలుసుకోడానికి కొన్ని ముఖ్యమైన తలంపులను బోధిస్తాము.

**ఆత్మను వధించును – ఏ ఆత్మను?**

**ఆత్మను వధించుటకు సంబంధించిన స్వీయానుభవం**

చాలా సంవత్సరాలుగా "ఆత్మను వధించుట"ను గురించి వింటూ వున్నానుగాని ఎన్నడూ దానితో సన్నిహిత సంబంధం లేదు. అయితే 1992లో నేను మధురైలో వున్నప్పుడు పరిస్థితులు మారాయి. అక్కడ ఒక సమావేశంలో బోధిస్తూ వుండగా ఒక పాస్టరు సాయంకాలం అదనంగా ఏర్పాటు చేసిన సువార్త కూడికలో ప్రసంగం చెయ్యమని కోరాడు. అతని ఆహ్వానాన్ని అంగీకరించాను. అది భిన్నంగా ఉంది. ఆదికాండం నుండి రక్షణను గూర్చి వర్తమానం అందించిన తరువాత ఆస్ట్రేలియా నుండి వచ్చిన ఇద్దరు మిషనరీలు ప్రసంగించడానికి ముందుకు వచ్చారు. ఆ వెంటనే వారు ప్రేక్షకులను తడవకు ఒక్కరి చొప్పున 'వధిస్తున్నారు'. కూడికకు హాజరైన ప్రజల తలలపై తమ చేతులుంచారు. హాజరైన వారిలో దాదాపు వందమందిని, ఒకరి తరువాత ఒకరుగా మైకం కమ్మిన స్థితిలో నేల మీదికి తొయ్యడమో లేక వారే పడిపోవడమో జరిగింది. ఒకరి తరువాత ఒకరు వెనక్కి వాలి నేల మీద పడ్డారు. వీటన్నిటినీ కనిపెట్టి చూస్తూ నేను వెనుక నిలబడి వున్నాను. అయితే అప్పుడు ఆ మిషనరీ వ్యక్తి వచ్చి నా ముందు నిలిచాడు. "నీవు ఆత్మలో వధింపబడాలి" అన్నాడు. "నాకు ఆత్మ ఉన్నది'" అని అతనికి చెప్పాను. మళ్ళీ మళ్ళీ వత్తిడి చేశాడు "నీవు ఆత్మలో వధింపబడాలి" అని. చివరకు వీటన్నిటిని బట్టి అపనమ్మకంతో వున్నా తక్షణమే దేవుని ప్రార్థించటం ప్రారంభించాను. "ఇది నిజంగా నీ ఆత్మే అయితే నన్ను పడదొయ్యి. ఇది నీ ఆత్మ కాని యెడల, నీ దూతలతో నన్ను కాపాడు" అని ప్రార్థించాను. ప్రార్థనలో నా పెదాలు కదలటం చూసి ఆ మిషనరీ, "ప్రార్థన చెయ్యకు!" అన్నాడు. ఇది మొదటి హెచ్చరిక "కర్ణపిశాచి" పని చేస్తున్నదనడానికి. ఇందులో తప్పు ఏదో ఉన్నదని తెలిసే మొదటి పరీక్ష.

ఇలా ఒకరి తర్వాత ఒకరుగా ప్రజలందరిపైనా "దాడి" జరిగింది. మాలో ముగ్గురం "ఆత్మపూని" క్రింద పడలేదు. అయితే ఇదంతా యిలా జరుగుతుండగా ఆ పని చేస్తున్న ఆ యిద్దరు మనుష్యులను గమనించి చూడటం ఎంతో ఆసక్తిదాయకంగా వుంది. ఒకరు వధిస్తూ వుంటే మరొకరు వెనక వుండి వారిని పట్టుకుంటున్నారు. పట్టుకున్నవాడు, వారికి దెబ్బతగలకుండా నేలపై వాల్చుతున్నాడు (ఒకవేళ ఇది నిజంగానే దేవుని ఆత్మ అయిన యెడల ఆయన ఎందుకు తన పిల్లలకు హాని కలుగజేస్తాడు? అని నేనిప్పుడు ఆశ్చర్యపోతున్నాను).

ఇంకా 'వధను' కొనసాగిస్తూ వున్నవాడు అప్పుడప్పుడు తాను క్రింద పడద్రోయాలనుకొన్న మనుష్యుని నేత్రాన్ని జాగ్రత్తగా తెరవడం కూడా ఆసక్తికరంగా ఉంది. అతని కనుపాప తన వైపే చూస్తూ ఉన్నదో లేక వెనక్కు తిరిగి పోయిందో చూడ్డానికి రెండు వేళ్ళతో ఒక కన్ను తెరుస్తాడు. కన్ను వెనక్కు తిరిగిపోయి వుంటే, నిజంగానే ఆ పురుషుడు లేక స్త్రీ మగత కమ్మి సులభంగానే నేలకు వాలిపోతారు. ఆ మనుష్యుని ఎంత గట్టిగా వెనక్కు తొయ్యాలో చూడ్డానికి అతడాపని చేస్తున్నాడా?

ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ఆ 'మిషనరీలు',

(...మిగతా 23వ పేజీలో)

ఎంతకాలం?

# ఆ బూతు సినిమాయే

**(డా॥ పి. సతీష్‌కుమార్, కల్వరి టెంపుల్, హైదరాబాద్‌వారి రచన)**

అప్పుడే కొత్తగా కాలేజీలో అడుగుపెట్టాడు సామ్యూల్. అన్నీ కొత్త ముఖాలు, కొత్త వాతావరణం, కొత్త పరిచయాలు. ఎవరితో స్నేహం చేయాలన్నది తన ముందున్న మొదటి ప్రశ్న. నవ్వుతూ మాట్లాడే వారు కొందరు, సీరియస్‌గా ముఖం పెట్టేవారు ఇంకొందరు, అసలు పట్టించుకోకుండా వెళ్ళేవారు మరికొందరు. అలా కొన్ని రోజులు గడిచిపోయాయి. అప్పు డప్పుడే అర్థమవుతుంది కాలేజీ జీవితం ఎలా వుంటుందో. ఆకతాయిగా తిరిగేవారు, వేళాకోలంగా మాట్లాడేవారు, అమ్మాయిల వెంటపడేవారు వేరే పనేమిలేనట్లు మనం కాలేజీలో చేరింది తిరగడానికి త్రాగడానికే అన్నట్లు ఎప్పుడూ అదో మైకంలో వుండేవారు, బుద్ధిగా చదువుకొని పైకొచ్చి మంచి భవిష్యత్తు కలిగి యుండాలని తాపత్రయపడేవారు... ఇది ఆ కాలేజీ వాతావరణం. దురదృష్టవశాత్తు సామ్యూల్ రూమ్‌మేట్స్ అందరూ జులాయిగా తిరిగేవారే.

సామ్యూల్! సినిమాకు వెళ్దాం వస్తావా? భలే మంచి సినిమా, అంతేకాదు కుర్రాళ్ళను రెచ్చగొట్టే విధంగా సినిమా అంతా బూతులే. ఈ అవకాశం మరలా రాదు, త్వరగా బయల్దేరు అన్నారు రూమ్‌మేట్స్. బూతు సినిమా అనగానే భయము, వణుకు పుట్టింది సామ్యూల్‌కి. వెంటనే 'రాను' అని గట్టిగా చెబుదామనుకున్నాడు కానీ, లోలోపల ఏదో తెలియని ఆశ అతన్ని తొందర చేసింది. ఇటువంటి బూతు సినిమా నేను ఎప్పుడూ చూడలేదు, అనేకమంది చెప్తుంటే విన్నాను అంతే! ఇప్పుడు నాకు ఈ అవకాశం దొరికింది. ఎవరికీ తెలియదు. పైగా సొంత ఊరికి చాలాదూరంలో ఉన్నాను. ఇవన్నీ అతనికి అనుకూలించాయి. లోలోపల భయపడుతున్నా 'సరే' అన్నాడు సామ్యూల్. సినిమా హాలు దగ్గరకు వెళ్ళి నా పర్సు మరిచిపోయానని ఒకడు, నా దగ్గర పది రూపాయలే వున్నాయని మరొకడు, చివరికి అంతా కలిసి సామ్యూల్ చేతనే టికెట్ కొనిపించారు. సినిమా చూస్తుంటే సామ్యూల్‌కి ఎక్కడలేని భయం పుట్టుకొచ్చింది. మధ్యలో వెళ్ళిపోవాలని అనుకున్నా పాపం వెళ్ళిపోనిస్తుందా? సినిమా మొత్తం చూశాడు. అంతటితో అయిపోయింది అనుకున్నాడు కానీ, హాస్టల్‌కు వచ్చి పడుకున్నా ఆ పాడు దృశ్యాలు కళ్ళముందు కనిపిస్తూనే ఉన్నాయి. తన తలంపులు పూర్తిగా పాడైపోయాయి. తర్వాత రోజు స్నేహితులకు తెలియకుండానే అదే సినిమాకు మళ్ళీ వెళ్ళాడు. పాపానికి, యౌవనేచ్ఛలకు రుచి మరిగిన సామ్యూల్ తన శరీరాన్ని, జీవితాన్ని పాడు చేసుకోవడం మొదలుపెట్టాడు. ఎప్పుడూ పాపపు ఆలోచనలే. ఎంత పాపం చేసినా తృప్తిలేదు. తాను చూడని బూతు సినిమాలు లేవు. చదవని పాడు పుస్తకం లేదు. వీటన్నింటికి ప్రారంభం ఆ బూతు సినిమాయే! కాని అతన్ని అంతటితో విడిచిపెట్టలేదు.

ఎన్నో ఆశలు పెట్టుకొని, గొప్పవాడు కావాలని కలలు కన్న తల్లి కలలు కన్నీళ్ళుగానే మిగిలిపోయాయి. తల్లి వ్రాసే ఉత్తరాలు చదవడం ఎప్పుడో మానేశాడు. పాపపు మాయలో పడి ఎంత పాపం చేసినా, ఎన్ని బూతు సినిమాలు చూసినా తృప్తి లేదు, నెమ్మది లేదు, ప్రేమించేవారు లేని దిక్కుమాలిన స్థితి. ఎందుకో తన గత జీవితం, తన తల్లి మాటలు జ్ఞాపకం వచ్చాయి. "చూడయ్యా! మీ తండ్రి మనల్ని అనాధలుగా చేసి ఎప్పుడో వెళ్ళిపోయాడు. నాకు మిగిలిందల్లా నీవు ఒక్కడివే. నిన్ను చూసుకుంటూ, నీ గురించి కలలుగంటూ ఇప్పటిదాకా బ్రతికాను. నీకేమైనా అయితే ఒక్క నిమిషం కూడా బ్రతకలేను. జాగ్రత్త! కాలేజీకి వెళ్తున్నావు, కష్టపడి చదువుకోవాలి. నీవు గొప్పవాడివి కావాలి, కూలి నాలి చేసి నీకెంత డబ్బైనా పంపిస్తాను". ఆ మాటలు జ్ఞాపకం వచ్చి కళ్ళ నుండి కన్నీళ్ళు జలజలరాలాయి. నా తల్లి రక్తాన్ని నేను బ్రాందీగా, బీరుగా మార్చుకున్నాను అనుకుంటూనే ఎందుకో ఈ నిరుత్సాహ, నిస్పృహల మధ్య తన తల్లిని చూడాలని, ఆ తల్లి చేతిముద్దలు తినాలని ఆశపుట్టింది. వెంటనే తాను చదవకుండా ప్రక్కన పడేసివున్న తల్లి ఉత్తరాలు చదువుతుండగా మాతృమూర్తి ప్రేమ, అనురాగాలకు కళ్ళు చెమ్మగిల్లాయి. అలా చదువుతూ మరో ఉత్తరం చింపి చదవసాగాడు...

ప్రియాతి ప్రియమైన సామ్యూల్‌కు అమ్మ ప్రేమతో

(...మిగతా 23వ పేజీలో)

# దేవుని ఘనపరచుట

యేసుప్రభువు పేరట పాఠకులందరికీ శుభాభి వందనములు. దేవుని ఘనపరచు వాడు ఘనపరచబడును. మొదటిగా మనము తెలిసికొనవలసిన విషయమేమంటే దేవుడు మనలను నిర్మించుటకు కారణము ఆయనను ఘనపరచుట కొరకే. అందుకై దేవుని ఘనపరచుట మనందరి కర్తవ్యం. బైబిలు గ్రంథములో చదివినప్పుడు ఆయన సృష్టించిన ప్రతి ఒక్క ప్రాణమున్న జీవి, ప్రకృతి అంతా కూడా దేవుని స్తుతిస్తున్నట్లుగా చూస్తున్నాము. పరలోకములో వున్న దేవదూతలు కూడా నిరంతరము దేవుని స్తుతిస్తున్నట్లుగా చూస్తున్నాము.

యెషయా 55:12,13లో దేవుని ఘనపరచిన ప్రజలు ఏ విధంగా ఘనపరచబడుతారో అన్న విషయము బయట పడుతుంది. "మీరు సంతోషముగా బయలువెళ్ళుదురు, సమాధానము పొంది తోడుకొనిపోబడుదురు. మీ యెదుట పర్వతములును మెట్టలును సంగీత నాదము చేయును, పొలములోని చెట్లన్నియు చప్పట్లు కొట్టును. ముండ్ల చెట్లకు బదులుగా దేవదారు వృక్షములు ఎదుగును". మనము ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నను మనలను ఆయన హెచ్చిస్తాడు. ప్రతి విదమైన అభివృద్ధి మానసికంగానూ, ఇహలోక విషయాల్లోనూ కలుగజేస్తాడు. ఇంకా యెషయా 43:2లో ఈ విధంగా వ్రాయబడి వుంది. "నీవు జలములలోబడి దాటునప్పుడు నేను నీకు తోడైయుండి నదులలోబడి వెళ్ళునప్పుడు అవి నీ మీద పొర్లిపారవు. నీవు అగ్నిమధ్యను నడచునప్పుడు కాలిపోవు, జ్వాలలు నిన్ను కాల్చవు". ఎంత గొప్ప వాగ్దానము కదా! పైన పేర్కొనబడిన విషయాలన్నీ ఆయన భక్తుల విషయాల్లో జరిపించి చూపాడు కాబట్టి మన జీవితాల్లో కూడా అలాంటి ఘనత పొందుట కొరకైన ఆసక్తిలో ప్రయత్నించాలని కోరుచున్నాను.

రాజైన దావీదు తన కీర్తనల ద్వారా స్తుతించి యెహోవా దేవుణ్ణి ఘనపరచాడు. కీర్తనల గ్రంథములో ఎక్కువ కీర్తనలు రచించి చివరన "సకల ప్రాణులు యెహోవాను స్తుతించు దురు గాక, యెహోవాను స్తుతించుడి" అనే వాక్యంతో ముగించాడు. ప్రాణమున్న ప్రతి ప్రాణి దేవునిని స్తుతించాలని ఆయన కోరిక. కీర్తనలు 86:12లో "నా పూర్ణ హృదయ ముతో నేను నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించెదను, నీ నామమును నిత్యము మహిమ పరచెదను" అని దేవునికి వాగ్దానము చేస్తున్నాడు. ప్రకటన గ్రంథము 4:10,11లో మనము చూసినప్పుడు పరలోకంలో ఆ దేవదేవుని సింహాసనము యెదుట 24 మంది పెద్దలు సాగిలపడి వారి కిరీటములను ఆయన పాదముల యొద్దనేసి ఆయనను ఘనపరస్తూ ఉంటారని తెలుసుకుంటున్నాము. ఆయనే మహిమ, ఘనత, ప్రభావములు పొందనర్హుడని కూడా వ్రాయబడి యుంది.

మత్తయి సువార్త 15:8లో యేసుప్రభువు శాస్త్రులు, పరిసయ్యులలను గురించి మాట్లాడుతూ వారు తమ పెదవులతో తనను ఘనపరచుదురుగాని వారి హృదయము తనకు దూరముగా ఉన్నది అంటున్నారు. మనము ఆలాగు ఉండరాదని మిమ్ములను కోరుకొనుచున్నాను. మనము మనస్ఫూర్తిగా దేవున్ని ఘనపరచినపుడే పైన పేర్కొన్న ఆశీర్వాదములు పొందుకుంటాము. అపొస్తలుడైన పౌలు దేవుని వాక్యము బోధించుట ద్వారా దేవుని మహిమపరచే వాడు. ఏ పరిస్థితుల్లోనైనా దేవుని ఘనపరచ లేకపోయి నప్పుడు చాలా బాధనొందేవాడు.

**"దేవుని ఘనపరచుట ఎలా?"** అనే అంశము మీద కొన్ని విషయాలు పరిశీలిద్దాము.

**(1)** మొదటిగా ఇచ్చుట ద్వారా దేవుని ఘనపరచవచ్చును. సామెతలు 3:9లో "నీ రాబడి అంతటిలో ప్రథమ ఫలమును నీ ఆస్తిలో భాగమును ఇచ్చి యెహోవాను ఘనపరచుము" అని వ్రాయబడియుంది. 10వ వచనములో తద్వారా వచ్చే ఘనత కూడా వ్రాయబడి వుంది. "అప్పుడు నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును, నీ గానుగలలో నుండి క్రొత్త ద్రాక్షారసము పైకి పొరలి పారును". దేవుని మహిమ పరచినపుడు మనము కూడా మహిమపరచబడతాము అనే విషయానికి ఇది ఒక ఉదాహరణ. దేవునికి ఇచ్చుటలో

చాలా జాగ్రత్త వహించవలెను. బైబిలులో వ్రాయబడియున్న ప్రకారము ఇవ్వాలి. రాబడిలో ప్రథమఫలము అని వ్రాయబడియుంది. మనము ఈ విషయం గురించి ఆలోచించినపుడు ఆదాము కుమారులు కయీను, హేబేలును గుర్తు తెచ్చుకోవాలి. ఆది.4:24లో చూచినపుడు కయీను పొలము పంటలో కొంతభాగము అర్పణగా తెచ్చినట్లు హేబేలు తన మందలో తొలిచూలున పుట్టిన వాటిని తెచ్చినట్లు చూస్తున్నాము. "యెహోవా హేబెలును అతని అర్పణను లక్ష్యపెట్టెను" అని వ్రాయబడి వుంది. హేబెలు దేవునికి ఇష్టమైన అర్పణను ఇచ్చుట ద్వారా దేవుని ఘనపరచినాడు.

**(2)** బీదల మీద కనికరము చూపుట ద్వారా దేవుని మహిమపరచవచ్చును. సామెతలు 14:31లో "బీదను కనికరించువాడు ఆయనను ఘనపరచువాడు'' అని వ్రాయబడి ఉంది. "విశ్వాసము క్రియలు లేనిదైతే మృతము" అని బైబిలు వాక్య ప్రకారము మనకు భక్తి, విశ్వాసము, ప్రేమ వుంది అని మాటల్లో చెప్పడము కాకుండా చేతల్లో చేసి చూపించాలి. మనకు అవకాశం దొరికినపుడెల్లా బీదలకు, అనాధలకు, విధవరాండ్రకు సాయం చేస్తే దేవుని ఘనపరచిన వారమౌతాము.

**(3)** సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుట ద్వారా దేవుని ఘనపరుస్తాము యెషయా 58:13లో ఒక ఆదేశము, దానితోపాటు వచ్చే ఆశీర్వాదము, ఘనత ప్రస్తావించ బడ్డాయి. విశ్రాంతి దినమును దేవునికి ప్రతిష్ఠించి దేవుని సన్నిధిలో దేవుని ఘనపరచిన యెడల ఉన్నత స్థలములలోకి మనలను ఎక్కించెదననియు, యాకోబు స్వాస్థ్యమును అను గ్రహించి మనలను ఘనపరచెదనని దేవుడు వాగ్దానము చేయుచున్నాడు. ఆదివారము మనము మందిరమునకు వెళ్ళుటలో అశ్రద్ధ చేసిన యెడల మనకు రావలసిన ఘనతను పోగొట్టుకుంటామని తెలిసికొనుట మంచిది.

**(4)** పరిశుద్ధ జీవితాలు జీవించుట ద్వారా దేవుని ఘనపరచ గలము. "నేను పరిశుద్ధుని కనుక మీరును పరిశుద్ధులుగా ఉండుడి" అని యెహోవా దేవుడు సెలవిచ్చియున్నాడు. కొండమీది ప్రసంగములలో యేసుప్రభువు ఈ విధంగా చెప్తున్నాడు. "హృదయశుద్ధి కలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు". పరిశుద్ధులుగా ఉండుటకు మన ప్రార్ధనా జీవితం దోహదపడుతుంది. మనము పరిశుద్ధులుగా ఉంటూ మన జీవితాల ద్వారా దేవుని ఘనపరుస్తూ సాక్షులుగా జీవించాలి. మన శరీరము దేవుని ఆలయం కాబట్టి దానిని పరిశుద్ధంగా ఉంచుకొనుట మన కర్తవ్యం.

**(5)** దేవుడు మన జీవితాల్లో చేస్తున్న అద్భుత కార్యాలను, మేలులను గురించి సాక్ష్యము చెప్పుట ద్వారా దేవునికి ఘనత కలిగించవచ్చు. కీర్తనలు 103:2లో దావీదు, "నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారము లలో దేనిని మరువకుము" అని వ్రాసియున్నాడు. "దేవునికి స్తుతియాగము చేయుము", "స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు" అనే వాక్యాలు కీర్తనలు 50వ అధ్యాయములో చూడగలము. మన జీవితాల్లో అనుదినము ఎన్నో మేలులు దేవుడు చేస్తుంటాడు. అవన్నీ ఇతరులతో చెప్పుట ద్వారా దేవునికి ఘనత.

**(6)** దేవుని చిత్తప్రకారము చేయుటవల్ల దేవుని ఘనపరచ గలము. ఏ పని చేసినా దేవుని చిత్తప్రకారము చేయుట ద్వారా మనకు విజయము కలుగుతుంది. ఆ విజయాల వెనుకనున్న రహస్యము తెలిసికొని అన్యులు నిజమైన దేవుని దగ్గరకు వస్తే అది ఘనత.

**(7)** సైతానుపై విజయము సాధించుట ద్వారా మనము దేవుని ఘనపరచగలము. ఎఫెసీ.6:10-17ల చెప్పబడిన ప్రకారము "అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తి మంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించు కొనుడి". సైతానుపై మనము విజయము పొందినప్పుడు దేవునికి మహిమ.

**(8)** దేవుని సేవించుట ద్వారా ఆయనను ఘనపరచవచ్చును: యోహాను 12:26లో యేసుప్రభువు ఈ విధంగా చెప్తున్నాడు. "ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘన పరచును". మనకు దేవుడిచ్చిన తలాంతులను దేవుని సేవకై ఉపయోగించి తద్వారా ఆయనను ఘనపరచవలెను.

పాఠకులందరికీ జ్ఞానము దయచేసి చదివినదంతా మననము చేసికొని దేవుని ఘనపరచుటకు తీర్మానించు కుంటారని ఆశిస్తూ దేవుని ప్రార్థిస్తున్నాము. ఆమేన్.

**- బి. విమలారెడ్డి, హైదరాబాద్**

(19వ పేజీ తరువాయి...)

ఆఫ్రికా నుండి వచ్చిన ఒక పెద్ద మనిషిని ఈ సంగతులకు సంబంధించి అతని సాక్ష్యము చెప్పమని కోరారు. అతని మాటల్లోనే "ఇది, నా భార్యకు చాలాసార్లు జరిగింది. నాకు కూడా జరగాలని నేను ప్రార్థన చేస్తున్నాను. నేను చెప్పగలిగిందంతా, అది ఎంతో బాగుంది అని మాత్రమే". ఇది, 'కర్ణపిశాచి' పని చేస్తూ ఉన్నదనడానికి రెండో హెచ్చరిక.

ఆ రాత్రి భోజన సమయంలో, ఒకే బల్ల వద్ద మేము భుజించుటకు లభించిన 'ఆధిక్యత'నుబట్టి, ఆస్ట్రేలియా నుండి వచ్చిన ఆ ఇద్దరు మిషనరీలను ఈ క్రింది ప్రశ్న అడిగాను. ''ఒక మనుష్యుడు, వాస్తవంగా, 'ఆత్మలో' ఎలా వధింపబడతాడు?". అందుకు వారు, "నీ మనస్సులోని ఆలోచనలన్నిటినీ ఖాళీ చెయ్" అని నాతో చెప్పారు. "అంతగా ఆలోచించడం ఆపివేసి, కేవలం ఆ పని జరగనియ్" అన్నారు. ఇది 'కర్ణ పిశాచి' పని చేస్తున్నదన దానికి మూడో హెచ్చరిక. **1. ప్రార్థించవద్దు, 2. ఆలోచించవద్దు, 3. మంచిదని భావించిన దాన్ని చెయ్యి, అని ఆత్మల లోకంలోని వారు ఎవరు చెబుతారు?**

**<u>మొదటిగా</u>** పరిశుద్ధాత్మ, దేవుడు అయిన నిజమైన ఆత్మ, "యెడతెగక ప్రార్థన చేయుడి" అని చెప్పాడు (1థెస్స. 5:16). **<u>రెండవదిగా</u>** పరిశుద్ధాత్మ, "మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి..." అని 2కొరింథి. 5:10లో వ్రాశాడు.

**<u>మూడవదిగా</u>** యేసు "ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువ ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" అని లూకా 9:23లో చెప్పాడు. "మంచిదని భావించిన దానిని చెయ్యి" మని కాదు యేసు వేదాంతం! మొదట దేవుడు, రెండవది ఇతరులు – యిదే పరిశుద్ధాత్మ యొక్క స్థిరమైన వర్తమానము. ఇదే పదిఆజ్ఞలు, ధన్యతలు, ప్రేమ అధ్యాయము, మరియు బైబిలంతటి సమగ్ర రూపము. 'మంచిది అని భావించిన' దానిని చెయ్యడం స్వప్రయోజనాన్ని మొదటిస్థానంలో ఉంచడమవుతుంది. మరి అది 'కర్ణపిశాచి' మంత్రం అవుతుంది. (సశేషం)

---

(20వ పేజీ తరువాయి...)

వ్రాయుట. అయ్యా! నువ్వు ఎలా వున్నావు? నా ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది. నిన్ను రమ్మని ఎన్నో ఉత్తరాలు రాశాను కానీ జవాబు లేదు. బహుశా నీ చదువులో పడి సమయం దొరికి వుండదు. అయ్యా! నువ్వు గొప్పవాడివి కావాలి. ఎవరి మీద ఆధారపడకుండా బ్రతకాలి. అనేకమందిని బ్రతికించాలి, యేసయ్య ప్రేమను చూపించాలి. వీలుంటే ఒక్కసారి వచ్చి వెళ్ళు. నిన్ను ఎంతో చూడాలని వుంది. ఎప్పుడు వస్తావో అని వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న మీ అమ్మ.

ఈ ఉత్తరం చదివిన వెంటనే బయలుదేరాలని తన తల్లిని చూడాలని ఎంతో ఆత్రంగా లేచాడు సామ్యూల్. ఈలోపు వేరొక ఉత్తరం కంటపడింది. గబగబా చింపి చదవసాగాడు... ప్రియమైన సామ్యూల్‌కు! మావయ్య వ్రాయుట. నువ్వు వస్తావని, నీ తల్లి కడసారి కోరికైనా తీరుస్తావని, నిన్ను కలవరించి కలవరించి మీ అమ్మ కన్ను మూసింది. నీవు కాలేజీలో చేరిన నాటినుండి ఒక్కరోజు కూడా తిరిగి ఇంటికి రాలేదు, ఉత్తరం వ్రాయలేదు. కనీసం నీ తల్లి అనారోగ్యంతో చావుబ్రతుకుల మధ్య ఉన్నదని వ్రాసినా నీకు చలనం లేదు. చివరికి చనిపోయిందని ఉత్తరం వ్రాసినా వస్తావో రావో తెలియదు. నీలాంటి దౌర్భాగ్యున్ని నీ తల్లి క్షమిస్తుందేమోకాని లోకం మాత్రం క్షమించదు. ఇట్లు సిగ్గుతో, మావయ్య.

తన మీద తనకే అసహ్యం వేసింది. పాపుప బ్రతుకులో పడి కని, పెంచి, గొప్ప చేయాలన్న నా తల్లి బ్రతికుందో లేదో అనే సంగతి కూడా తెలియని పాపాత్మున్ని, నాలాంటి వాడు బ్రతకకూడదు, నాకు మిగిలింది ఆత్మహత్యే అని కృంగిపోతూ రైలుపట్టాల దగ్గరకు నడుకుంటూ వెళ్లుచుండగా ...'ఎంత పాపినైనను యేసు చేర్చుకొనును' అనే పాట వింటూనే ఆ చర్చిలోనికి వెళ్ళి మోకాళ్ళ మీద పడి పాపాత్ముడనైన నన్ను క్షమించు ప్రభువా! అని ఏడ్చాడు. పాపాలు క్షమించబడ్డాయి కానీ, దాని ఖరీదు ఎంతో చూశారుగా!

ప్రియ స్నేహితుడా! "అల్పకాలము పాపభోగము అనుభవించుటకంటె క్రీస్తుయేసునందు నింద గొప్ప భాగ్యమని ఎంచి" (హెబ్రీ. 11:24) పరిస్థితులు విషమించక ముందే నీ జీవితాన్ని యేసయ్యకు సమర్పించుకుంటావా?

# The Care of the Divine Providence

Greetings to the readers of this passage in the precious name of the Lord Jesus Christ. Today we shall mediate on the care of the Divine providence. Those who wait upon the Lord in the way of the duty may hope to be both protected and supplied by a particular care of the Divine Providence. God loves all equally whether we are poor or rich, whether we love Him or not, whether we have position or not.

In 2 Kings 4th chapter, we come across two women, one poor and the other rich. But both of them have problems. No one is without problems in this world. They vary from person to person. In the case of the 1st person, she has lost her husband, her bread winner. The woman is facing financial crisis with debts and her two sons are going to be the slaves to the creditor. She is upset. She doesn't have any body to come to her rescue. She approached the prophet Elisha. Elisha performed a miracle by increasing the oil supply for the widow. He provided enough oil for her to pay her debt and to maintain her family. The woman acts as advised by him and is relieved of her problems in a miraculous manner. Elisha's miraculous acts recorded in this chapter present spiritual truths in a dramatic action. The narrative of the widow and her children reveals that God cares for His children in need and in trouble. The widow and her children represent God's forsaken and appressed people. Compassion and care for the needy are signs of genuine faith in God and true piety.

The second woman of Shunnam is rich and is known for her friendly reception of the guests (hospitality). She is barren (unfruitful). The narrative of this wealthy shunnammite. Contains 3 parts (1) God blesses the faithful woman by giving her a son (8-17). (2) God caused her to be severely tested by permitting the son to be taken away from her (18-21). (3) God restored her son's life as she held firmly to God's word of promise (22,28,37) afflictions. Many times God allows His faithful ones to pass through inexplicable trials and afflictions. (Heb.17:40, Job 1st and 2nd Chapters) but then later, they experience His love, grace and compassion as they hold firmly to Him in faith (Ps.25:1, Rom.8:28 & Heb.11:6). A woman finds joy and contentment when she becomes a mother, the Shunemite woman lost her son and she approaches the prophet and God uses Elisha to revive the life of the dead boy. This incident highlights the Shunammite woman's perseverance and her maternal love. The Bible says that God's love is more intense than that of a mother's (Isa.49:15). Elisha intercedes with God to get back the life of the boy. The woman had a prophet's reward as she had received Elisha in the name of a prophet.

These two incidents remind us of God's care, His power and concern for His children. God will definitely fulfil our needs at the appropriate time. The eyes of the Lord are on those who fear Him, on those hope is in His unfailing love, to deliver them from death and keep them alive in famine. "the young lions do lack and suffer hunger, but they that seek the Lord, shall not want any good thing" (Ps.34:10). "Therefore, take no thought saying, 'what shall we eat? Or what shall we drink? or where with shall we be clothed? For after all, those things do the gentile seek. For, your Heavenly Father knoweth we have need of all these things. But seek ye the kingdom of God and His righteousness and all these things shall be added unto you" (Matt. 6:31-33).

**Smt. Kamalamma, Pulivendula**

సాక్ష్యము

# కీ.శే. రెబ్బా ప్రసాదరావు



రేపల్లె మండలం బొబ్బర్లంకలో కూటములు ఏర్పాటు చేసి జరిగించిరి. ప్రసాదరావు దేవుని వాక్యమును బలముగా బోధించుచుండగా అనేకులు తమ పాపముల విషయమై ప్రలాపించిరి. యేసుక్రీస్తు నామములో అనేకమంది రోగులు స్వస్థపరచబడిరి. ఈ కూటములలో గొప్ప ఉజ్జీవము కలిగినది. ప్రజలు చుట్టుప్రక్కల గ్రామాల నుండి గుంపులు గుంపులుగా హాజరగుచుండిరి. దయ్యములు విస్తారముగా వదలుచు, ప్రజలు పాపముల విషయమై ప్రలాపించు చుండిరి. పరిశుద్ధాత్మ దేవుని కార్యము జరుగుచుండగా అనేకమంది హిందువులు సహితము దేవుని యొద్దకు వచ్చుచుండగా పదిమంది హిందువులు ప్రసాదరావును కొట్టవచ్చిరి. కాని ప్రభువు వారి నోర్లు మూయించి పంపెను. వారి మనస్సాక్షి గద్దింపగా వెనుదిరిగి పోయిరి. ప్రసాదరావు ప్రభువు చేసిన ఈ కార్యము నిమిత్తము ప్రభువు సన్నిధిలో విలపించిరి. ఎందుకనగా ప్రభువు ముందుగానే ఆయనకు స్వరము ద్వారా ఈ విధంగా తెలియచేసిరి. 'ముండ్లుగల దట్టమైన మహారణ్యం గుండా వెళ్ళుచు సాక్ష్యమియ్యవలెను' జయము దొరికినదని ప్రభువును స్తుతించిరి.

పై జరిగిన అద్భుత కార్యములను చూచిన చోడాయపాలెం గ్రామ ప్రజల కోర్కెనుబట్టి వారి గ్రామములలో కూడ మీటింగులు ఏర్పాటు చేయగా సాతాను ప్రసాదరావు ఆరోగ్యం దెబ్బతీయ ప్రయత్నించినది. గొంతు బొంగురు పోయింది. రెండవ దినమున దేవుని ఆత్మ దిగునని ప్రభువు ప్రసాదరావుతో చెప్పిరి. అదేవిధంగా దేవుని ఆత్మ బలంగా పనిచేసెను. అనేకమంది మారుమనస్సు పొందిరి. ప్రభువు నామము మహిమ పరచబడెను.

బాపట్ల దగ్గరలో గుడిపూడి అనే గ్రామంలో సత్యానందం (లూథరన్ చర్చి సంఘపెద్ద) వారి కుమారుడు తొమ్మిది నెలల బాబుకు జబ్బు చేయుటచే బొల్లెద్దు జాన్, ప్రసాదరావులను పిలిపించుకొని గుడిపూడిలో కూటములు ఏర్పాటు చేసిరి. ఆ యిద్దరు దైవజనులు వెళ్ళి ప్రార్థన చేయగా ఆ బిడ్డకు స్వస్థత జరిగింది. సభలు బహు ఉజ్జీవముగా జరుగుచుండెను. ఆ సభలకు ఆ గ్రామంలో పనిచేయుచున్న టీచరు అన్నమ్మ, ఆమె భర్త దేవసహాయం హాజరైరి. వీరు స్టూవర్టుపురమునకు చెందినవారు. ఆ సభలలో అన్నమ్మ, దేవసహాయం తమ పాపముల విషయమై పశ్చాత్తాపపడి ప్రార్థించి, మారుమనస్సు పొందిరి. మూడు దినములు దేవసహాయం కళ్లు మూసుకొనిపోయి కళ్ళు తెరువ లేకుండెను. వారి తల్లి దైవసేవకులను ఎంతో నిందించింది. అననీయ ప్రార్థించగా సౌలు కళ్ళు తెరువబడిన రీతిని ప్రసాదరావు, జాన్‌గార్లు ప్రార్థించగా దేవసహాయం కళ్ళు తెరువబడి నూతన సృష్టిగా మారి, గొప్ప దైవజనులుగా మార్చబడినారు.

దొంగతనము, త్రాగుడు, జూదములకు బానిసలైన ప్రజలకు స్టూవర్టుపురం నిలయమైయుండెను. గుడిపూడి సభలలో రక్షింపబడిన దేవసహాయం, అన్నమ్మ దంపతులు, రామయ్య (యేసుదాసు) భార్య దీనమ్మలు, స్టూవర్టుపురం నివాసులగుటచే, వారు రక్షింపబడిన దినము నుండి తమ స్వజనుల రక్షణపట్ల భారము కలిగినవారై, ప్రసాదరావును, వారి మామగారైన శ్రీ బొల్లెద్దు జానును స్టూవర్టుపురంలో 1990 ఫిబ్రవరి 16 నుండి 20 వరకు ఉజ్జీవ సభలు ఏర్పాటు చేసి ఆహ్వానించిరి.

రామయ్య అనునతడు భయంకరమైన దొంగ. ఒకసారి అతడు దొంగతనములో పట్టుబడినప్పుడు అక్కడి స్థానికులు 21 రోజులు మెడ వరకు నేలలో పూడ్చి వుంచినను అతడు తన దొంగతనమును ఒప్పుకోలేదట. తదుపరి అతడు తన పాప ఫలితముగా విపరీతమైన కడుపునొప్పితో బాధపడుచు, ఎంతో వ్యయము చేసికొనినను, ఎంతమంది వైద్యులను ఆశ్రయించినను, ప్రయోజనము లేక ఈ ఉజ్జీవ సభలకు వెళ్తే స్వస్థత జరుగుననుకొని వచ్చి స్వస్థత ప్రార్థన చేయించు కొనుచున్న వారి వరుసలో నిలువబడెను. దైవజనులు నూనె రాసి యేసునామమున కడుపునొప్పిని గద్దించిరి. ఒక్క క్షణంలో రామయ్య కడుపునొప్పి తగ్గిపోయెను. యేసుప్రభువు శక్తిమంతుడైన దేవుడని గ్రహించగలిగాడు. మరునాడు సభలకు వెళ్ళి అయిష్టముగా వెనుక భాగమున కూర్చుండి వాక్యము వినుచుండగా పరిశుద్ధాత్మ అతని మీదికి దిగినాడు.

సాక్ష్యము

# వైస్ ఛాన్సలర్ మద్దెల ఏబెలు

1999లో నా చిన్న కుమారుడు నతనయేలు మద్రాస్ వైవామ్ (యూత్ విత్ ఏ మిషన్)లో చదవటానికి వెళ్ళాడు. అక్కడ అమెరికా నుండి చదవటానికి వచ్చిన డరెన్ పరిచయమై స్నేహంగా మారింది. అప్పుడప్పుడు డరెన్ నివసించే మిదె మీద గదికి వెళ్ళేవాడు. ఒకరోజు డరెన్ తన గది క్రింద భాగంలో నివశించే ఇంటి యజమానులు క్రైస్తవులని చెప్పాడు.

నతనయేలు వారిని కలుసుకున్నాడు. ఇంటి యజమాని విక్టర్ రాజకుమార్ బ్యాంక్ మేనేజరు. ఆయన సతీమణి కళావతి. ఆమె మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. దైవభక్తిగలవారు. కళావతిగారి తండ్రి రెండుసార్లు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసియున్నారు.

హన్నాకృప మాసపత్రిక వారికి పంపించడం జరిగింది. జనవరి 2006న డాక్టర్ ఏబెల్‌గారి వద్ద నుండి ఈ క్రింది ఉత్తరం వచ్చింది. Dr. Prof. M.Abel, M.A.,Ph.D.,D.Lit., Former Vice Chancellor, Sri Krishna Devaraya University, Principal Rtd., Madras Christian College.

ఉత్తరం : ప్రియమైన సహోదరుడు సామ్యేలుకు రక్షకుడైన యేసుప్రభువు నామమందు మీకు శుభాకాంక్షలు. మీ యొక్క ఆధ్యాత్మిక మాసపత్రిక హన్నాకృపను గత కొన్ని సంవత్సరాలుగా చదువుతున్నాను. క్రమముగా పంపిస్తున్నందుకు ధన్యవాదములు. ఆత్మీయ జీవితము పురోగతిని కాంక్షించు వారందరికి మీ పత్రిక చాలా సహకారియై యున్నది. పత్రికలో ప్రచురించబడుచున్న ప్రతి వ్యాసము, సాక్ష్యముల ద్వారా నేనెంతో ప్రోత్సహించబడియున్నాను. నేటి ప్రపంచములో ఆర్థిక చిక్కులలో సతమతమవుతూ, దిక్కు తోచక చీకటిలో వున్నవారికి నిరీక్షణ రేఖయై హృదయములో శాంతి, లోతైన విశ్వాస జీవితమునకు నడిపించునదై యున్నది.

ప్రజలను చీకటిలో నుండి వెలుగులోనికి నడిపించుటకు మిమ్మును ప్రభువు ఆశ్చర్యకరమైన రీతిలో వాడుకొనుచున్నందుకు ఆయనను నేను స్తుతిస్తున్నాను. విచారములోను, భయాందోళనలలోను నింపబడియున్న వారికి ఈ పత్రిక ద్వారా మీరు చేయుచున్న మహోన్నతమైన ఈ పరిచర్యను మీరు కొనసాగించుటకు మిమ్ములను ఆయురారోగ్యములతోను, జ్ఞానముతోను నింపవలెనని ఆయనను ప్రార్థిస్తున్నాను. నాస్తికత్వంతో, లోక చింతలనబడే అలల తాకిడితో దిక్కుతోచక కొట్టబడుచున్న వారికి మీ పత్రిక ఒక లంగరు వంటిది.

దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక. మీ కొరకు మీ పరిచర్య కొరకు నేను నిత్యము ప్రభువును ప్రార్థించెదను. నేటి ప్రపంచములో దేవుని రాజ్యమును అంచుల వరకు వ్యాపింపజేయుటకును నాకు పత్రిక పంపిస్తున్నందుకు కృతజ్ఞతగా ఈ వెయ్యి రూపాయల చెక్కును పంపిస్తున్నాను. 2006 నూతన సంవత్సర దీవెనలు మీకు కలుగును గాక!

సం॥ **యం. ఏబెల్**

పై ఉత్తరమును 2006 ఫిబ్రవరి పత్రికలో యధాతదంగా ఇంగ్లీషులోనే ప్రచురించాము. ఏబెల్‌గారి ఉత్తరం ద్వారా మేమెంతో బలపరచబడి వారిని చూడవలెనని వారి సాక్ష్యము వ్రాసుకొని ప్రచురింపవలెనని మద్రాసులోని వారి ఇంటికి వెళ్ళాను. ఆయన వయస్సు 83 సం॥లు. ఆయన ఉద్యోగ విరమణ చేసి అప్పటికే పాతికి సంవత్సరాలైంది. అయినా లెక్కలేనన్ని ప్రజాహిత కార్యక్రమాలు, దైవారాధనలు, రేడియో ప్రసంగాలు, చెప్పలేనన్ని, నేను వ్రాయలేనన్ని నిర్వహిస్తున్నారు. వారి సతీమణి ప్రభువు చెంతకు చేరి పది సంవత్సరాలైంది. ఆయన ఒక్కరే ఇంట్లో అవిశ్రాంత పరిచర్య అన్ని రంగాలలో.

వారి సాక్ష్యము వ్రాసికొనటానికి ఒక్క అరగంట కూడా వారికి సమయము లేకపోయింది. వారి రేడియో ప్రసంగము, వారు తెలుగులో వ్రాసిన కొన్ని గ్రంధాలు నాకిచ్చారు. వాటిలో కొన్ని ఇంతకుముందు హన్నాకృప పత్రికలో ప్రచురించాము.

గౌరవనీయులైన యం.బెంజమిన్‌గారు బ్యాచిలర్ ఆఫ్ డివినిటి డిగ్రీ పొందుటకు నిర్వహించవలసిన విధులలో భాగముగా ప్రొఫెసర్ యం. ఏబెల్‌గారు చర్చికి, సొసైటీకి, ముఖ్యంగా చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాకు చేకూర్చిన సహాయక సేవలను గూర్చిన పరిశోధనను హైదరాబాద్‌లోని ఆంధ్రా క్రిస్టియన్ థియోలాజికల్ కాలేజి ప్రిన్సిపల్ రెవ. డా॥ ఆర్. యేసురత్నంగారి పర్యవేక్షణలో ఏప్రిల్ 1996 ప్రచురణను ఏబెల్‌గారు నాకిచ్చారు. ఆ గ్రంధమును చదివిన తర్వాత

మానవుల జీవితాలను మలచుటలో దేవుని ఆశ్చర్యక్రియలను చదివి నేను విస్మయమొందాను.

2007 డిసెంబరులో డా॥ ఏబెల్‌గారి వద్ద అపాయింట్ మెంట్ తీసుకొని సరియైన సమయమునకు భిన్నంగా మద్రాసులోని వారి ఇంటికి వెళ్ళాను. కాని 84 సంవత్సరాల వయస్సులో ఒక్క గంట అయినా విశ్రాంతి లేని కార్యక్రమ ములలో వున్న ఆయన వద్ద నేను ఆయన వ్యక్తిగత సాక్ష్యము పొందలేకపోయాను. అయినప్పటికి వారి సాక్ష్యము ప్రచు రించుటకు నాకు వీలు కలిగించమని ప్రభువును ప్రార్థించుట మానలేదు.

2008 ప్రారంభములో ఏబెల్‌గారి కుమార్తె ప్రొఫెసర్ కళావతిగారు అమెరికాలోని వారి బంధువుల యొద్దకు వెళ్ళారు. అక్కడ అమెరికాలోని న్యూయార్క్ బ్రూక్లిన్ పట్టణ నివాసి బ్రదర్ లెస్టర్‌హాస్మన్‌గారి వ్యక్తిగత సేవను గురించి విన్నారు. కాని చూడలేదు. తర్వాత కొద్దికాలంలోనే బ్రదర్ లెస్టర్‌గారు గుజరాత్‌లో ఆధ్యాత్మిక కూడికలు ముగించుకొని మద్రాసు వచ్చినప్పుడు కళావతి రాజకుమార్ దంపతులను చూశారు. ఇండియా  దేశములో మరొక ఆధ్యాత్మిక సువార్త స్వస్థత సభలు నిర్వహించుటకు వారిని సహాయము కోరి అమెరికా వెళ్ళిపోయాడు.

కళావతి దంపతులు ఈ విషయమై ప్రార్థించినప్పుడు హన్నాకృప ఎడిటర్ నతనయేల్‌ను ప్రభువు వారికి బయలు పరిచాడు. అదే సమయంలో నతనయేలు మద్రాసులో కళావతి రాజకుమార్ దంపతులను దర్శింప వెళ్ళాడు. ఇది దేవుని ప్రణాళికలో భాగమని నమ్మిన ఆ దంపతులు నతనయేలును సహో. లెస్టర్ విషయం ప్రస్తావించి ఆయన అడ్రసు నతనయే లుకు ఇచ్చారు. నాలుగు నెలల ప్రార్థన తర్వాత నవంబరు నెలలో బ్రదర్ లెస్టర్ మద్రాసు వచ్చారు. కళావతి దంపతులు వారిని విమానాశ్రయంలో కలుసుకొని నతనయేలుకు బాధ్యత అప్పగించారు.

నవంబరు 7,8,9 తేదీలలో ఒంగోలు ఏ.బి.యం. కాలేజి గ్రౌండ్సులో అద్భుతముగా సభలు జరిగాయి. కళావతి రాజకుమార్ దంపతులు ఒంగోలు వచ్చి సభల నిర్వహణలో నతనయేలుకు సహాయ సహకారాలు అందించారు. సభలు జయప్రదముగా ముగిశాయి. ఆ సందర్భంలో నాకు ఏబెలుగారి కుమార్తె కళావతిగారి ద్వారా ఏబెల్‌గారి సాక్ష్యము తీసుకొను టకు వీలు కలిగినది.

**<u>సాక్ష్యము :</u>** కర్నూలు జిల్లా జాగలమర్రి మండలంలోని పెద్దబంగలి గ్రామము నల్లమల్ల అడవిలో ఉన్నది. అక్కడ నివశించే వారు ఎక్కువమంది చదువులేనివారు. అయితే అనాగరికులు కారు. క్రైస్తవ మతమునకు ప్రాముఖ్యత ఉన్నది.

ఆ గ్రామములో మద్దెల టైటస్, మాణిక్యమ్మ దంపతులు ఆర్థికముగా స్థితిమంతులైనను వారికి జన్మించిన ఎనిమిది మంది సంతానములో నలుగురు ఆడపిల్లలు, ముగ్గురు మగ పిల్లలు పాఠశాల అనేది ఎరుగరు. అటువంటి కుటుంబంలో ఆఖరి వాడైన ఏబెల్‌గారిని దేవుడు తన నామము కొరకు ఏర్పరచుకున్నాడు.

పుట్టిన నాటనుండి ఊహ తెలిసినంత వరకు తల్లి దండ్రులకు తనని దేవుని సేవకై సమర్పించుకున్నారని గ్రహించాడు. తండ్రికి చాలా పశువులు ఉన్నాయి. అందువలన పాడి సమృద్ధిగా ఇంట వుండేది. తన తల్లియైన మాణిక్యమ్మ స్వచ్ఛమైన నెయ్యి తీసి తెల్లవారుజామున తన ఇంటికి దగ్గర్లో వున్న చర్చీలో దీపమును వెలిగించేది. తన కనిష్ట కుమారుని తన వెంట ఉదయ సాయం కాలములు దీపము వెలిగించ టానికి వెంట తీసుకొని వెళ్ళినందున బాల్యములో తన హృదయములో దేవుని విషయమై వెలిగిన దీపమును ఏబెలు గారు ఎన్నడు ఆరిపోనియ్యలేదు.

ఆ వూరిలో సింగిల్ టీచర్ ఎలిమెంటరీ స్కూల్లో సాత్రి మోజస్‌గారు టీచర్. ఆయన ఏబెల్‌గారికి ప్రథమ ఉపాధ్యా యునిగా బాల్యదశ నుండే ఏబెల్‌గారిలో దాగియుండిన ప్రతిభను వెలుగులోకి తేవడానికి శ్రమించాడు. ప్రవక్తయైన సమూయేలువలె మందిరమును రోజూ శుభ్రం చేస్తూ కంఠత వాక్యములు నేర్చుకునేవాడు.

అయిదో క్లాసు అయిపోయిన తర్వాత ముత్యాలపాడులో యస్.పి.జి. బాయిస్ బోర్డింగ్ స్కూల్లో ఉండి హైస్కూలు చదువవలసి వుంది. బోర్డింగు స్కూలు మిషన్ ఛైర్మన్ గుండాల ఫిలిప్‌గారు ఒంగిలి వచ్చారు. ఎవరు పెద్దవారు వచ్చినా పాడిపంటలు ఉన్న టైటస్‌గారి ఇంటికి రావలసిందే. ఫిలిప్‌గారు వచ్చినప్పుడు ఏబెల్‌గారికి తొమ్మిది సంవత్సరాలు. సేవాసక్తి చూచి బోర్డింగ్ స్కూలో చేరి చదవమన్నారు. యస్.పి.జి. డీనరీ ఒంగిలిలో  తొమ్మిది మైళ్ళ దూరంలో ఉంది. అది మిషన్ ముఖ్య కేంద్రము. ఫిలిప్‌గారు సాత్రి మోజస్‌ని పిలిచి ఏబెల్ విషయం శ్రద్ధ తీసుకో ఆ అబ్బాయికి అంత గొప్ప ఆరోగ్య స్థితిలేదు అన్నాడు.

ఏబెల్‌గారి అన్న పేతురు కూడ తమ్ముణ్ని బాగా చదివించాలన్న ఆసక్తి కలిగి వుండేవాడు. ఎంట్రెన్సు పరీక్షకు అంతదూరం నడవలేడని పేతురు ఏబెల్‌గారిని తన భుజాల మీద కూర్చోబెట్టుకొని తీసుకొని వెళ్ళి పరీక్ష వ్రాయించాడు. పరీక్ష వ్రాయటానికి ఆళ్ళగడ్డ తాలూకా ప్రొద్దుటూరు ప్రాంతాల నుండి దాదాపు నలభై సంఘాల నుండి పిల్లలు వస్తారు. వందమంది పిల్లలలో ముప్పై మందిని మాత్రమే తీసుకుంటారు. ఏబెలుగారి మార్కులు చూసి పూర్తి స్కాలర్‌షిప్‌తో ముప్పైమందిలో ఒకరిగా తీసుకున్నారు.

1928లో మంచి చర్చి కట్టారు. ఆ చర్చి ప్రతిష్టకు దోర్నకల్ నుండి బిషప్ అజ్రయ్యగారు వచ్చారు ఆయన మొదటి భారతీయ బిషప్. అజ్రయ్యగారు వచ్చినప్పుడు ఏబెలుగారు ఆయనకు పరిచర్య చేశారు అజ్రయ్యగారు తమిళనాడుకు చెందిన నాడారు వంశీయుడు.

1933లో ముత్యాలపాడు హాస్టల్లో చేరి హైస్కూలు విద్య కొరకై ప్రవేశ పరీక్ష వ్రాయవలసి వుంది. పరీక్ష జరిగే రోజుల్లో జ్వరము వచ్చింది. కె.బి.దేవభూషణంగారు తన భుజాల మీద మోసికొని వచ్చి నంద్యాల బస్ ఎక్కించాడు. జూన్‌లో హాస్టల్లో చేరేటప్పుడు తన తల్లి బైబిలు, కీర్తన పుస్తకం కొనిచ్చింది. తన సొంత బైబిలును చూసి తన్మయత్వం చెంది బడి మెట్ల మీద కూర్చుని బైబిలంతా అయిదు రోజుల్లో చదివి ముగించారు.

(సశేషం)


## కొడవటికంటి రచనలు



పుష్పాంజలి పబ్లికేషన్స్


## చందా వివరములు

**హన్నాకృప పత్రిక ప్రతినెల 1వ తేదీన ఒంగోలులో పోస్టు చేయబడుతుంది. ఇంతవరకు ఒక్క నెలైనా ప్రచురణ తప్పిపోలేదు. పత్రికకు వచ్చే సహాయము ప్రతి రూపాయిని మేము ప్రతినెలా పత్రికలో ప్రచురిస్తున్నాము. ఆ పట్టికను పరిశీలిస్తే పాఠకులైన చందాదారుల వలన ఈ పత్రిక నడిపించబడుట లేదని, ప్రభువును ప్రేమించిన బిడ్డలు ప్రభువుచే ప్రేరేపించబడి ఆర్థిక సహాయం చేస్తున్న వారి ద్వారా మాత్రమే ఈ పత్రిక నడిపించబడుతుందని తెలుస్తుంది. కనుక చందా వివరములను పత్రికలో ప్రచురించటం లేదు. ప్రేరేపించబడిన వారు ఆన్‌లైన్ ద్వారాగాని, మనియార్డరు ద్వారాగాని, స్వయముగా గాని అందించవచ్చును. అలా పంపిన వారు 9866716506 ద్వారా మాకు తెలియజేయ మనవి**

**– చీఫ్ ఎడిటర్**

యూదయలో ఆయన (యేసు) సేవ అంతటిలో ఆయన ప్రార్థన జీవితాన్ని శిష్యులు గమనిస్తున్నారు. ఆయన దగ్గర ప్రార్థించుటం నేర్చుకున్నారు. అర్ధరాత్రివేళ అయినా, అపరాత్రివేళ అయినా ప్రార్థించవచ్చునని ప్రార్థనలో మనం పొందినవన్నీ తండ్రి వద్దనుండి పొందటమువంటిదే. చెడ్డ తండ్రులు బిడ్డలకు మంచి వస్తువులు ఇస్తున్నారు. అటువంటప్పుడు పరలోకపు తండ్రి మరి నిశ్చయముగా మంచి వస్తువులను మనకు ఇస్తాడు అని చెప్పాడు.

ప్రార్థన చేసేటప్పుడు అవి మనం పొందియున్నామని నమ్మమన్నాడు. మనము అడిగినవి –మన హృదయవాంఛలు మనకు తగిన సమయంలో ఆయన ఇస్తాడని నమ్మాలి. మనం ప్రార్థించేటప్పుడు మన మెదడు కంటే మన హృదయాన్ని అందుండే వేదనను ఆత్మయైన దేవుడు గమనిస్తాడని అన్నాడు.

యేసు యూదయలోనే సేవ చేస్తున్నాడు. గలలియలో కంటే శాస్త్రులు, పరిసయ్యులు ఇక్కడ ఎక్కువమంది నివశిస్తున్నారు. ఒకానొక సందర్భంలో ఆయన మూగ దయ్యమును వెళ్ళగొట్టు చున్నాడు. ఈ విషయంలో ఆయన దగ్గర ఎంత మంది శిష్యులు వున్నారో యేసుకు తెలుసు. నిద్రలేచిన ఆయన ఇంకా చీకటి వుండగానే ఆయన ఏకాంత ప్రదేశమునకు వెళ్లి ప్రార్థన చేసికొని ప్రజలలోనికి వస్తాడు. ఎప్పుడైనా ఏ ప్రదేశములో వున్నప్పటికీ చుట్టుప్రక్కల పల్లెలు గ్రామాలలో జనులు ఆయన వద్దకు రావడానికి సిద్ధపడి వస్తారు. చాలాదూరం నుండి నడిచి వస్తారు. దినమంతా రోగులను అపవిత్రాత్మలను వెళ్ళగొడుతుంటాడు.

అయితే ఇక్కడ ఇప్పుడు ఆయన మూగ దయ్యమును వెళ్ళగొట్టుచుండెను. ఆ దయ్యము పోయిన తర్వాత మూగ వాడు మాట్లాడటము ప్రారంభించాడు. జనం ఆశ్చర్య పోయాడు. దయ్యము వెడలిపోయిన వాడు దేవుని మహిమ పరుస్తుంటే మేము ధర్మశాస్త్ర నిపుణులము, వేదాంతులము అని చెప్పుకునే వారి నోటిలో నుండి దేవదూషణ పదాలు బయటకు వచ్చాయి. అంటే నిజానికి మూగ దయ్యమువలె మాటలాడే దయ్యాలు కూడా ఉన్నాయి అన్నమాట. వీరు శాస్త్రులు. ధర్మశాస్త్రమంతా చిన్నతనము నుండి కంఠత పెట్టినవారు.

యేసును వారు 'వీడు' అన్నారు. పైపెచ్చు దయ్యముల రాజైన బయెల్జెబూబు యొక్క శక్తితో తన క్రింద పనిచేస్తున్న దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడు అన్నారు. వారిలోనే పరిసయ్యుల తెగకు చెందినవారు. పరలోకము నుండి ఒక సూచక క్రియను చూపించమని అడిగారు. అలా చూపిస్తే మెస్సయ్యవి అవుతావు అని అర్థం. మెస్సయ్యగా యేసు వారి మధ్యలో ఋజువు పరచుకోవాలని అర్థం. యేసు మెస్సయ్యగా ఋజువు పరచుకోవాల్సిన అవసరం యేసుకు ఏమీ లేదు. ఆత్మీయ మెస్సయ్య కొరకు ఎదురు చూస్తున్న వారి యొద్దకు యేసే నడచి వెళ్ళాడు.

శాస్త్రులవైపు చూస్తూ సాతాను రాజ్యములో పనిచేస్తున్న వారు శాస్త్రులు అని వారెరుగరు కనుక వారి కుమారులు దయ్యములను వెళ్ళగొట్టుచున్నారని వారు చెప్పుకుంటుంటారు కనుక మీ కుమారులు ఎవరి శక్తితో దయ్యమును వెళ్ళగొట్టుచున్నారు అని అడిగాడు. మీ కుమారులే మీకు తీర్పు తీర్చువారు అన్నాడు. దయ్యముల వలన దయ్యములను వెళ్ళగొట్టెవారు వారి పనులు, మాటలు కూడా దయ్యాల వలెనే ఉంటాయి. పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలించవు వారి ఫలములను బట్టి మీరు వారిని తెలుసుకుంటారు అన్నాడు. తనకు తానే వ్యతిరేకముగా వేరుపడిన ప్రతి రాజ్యమును పాడైపోవును, తనకు తానే విరోధమైన ఇల్లు కూలిపోవును.


తరువాత మూగ దయ్యమును వెళ్ళగొట్టిన మనుష్యునితో అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదలిపోయి తర్వాత అది విశ్రాంతి వెదకుచూ నీరు లేని చోట్ల తిరుగుచుండును. విశ్రాంతి దొరకనందున నేను విడచి వచ్చిన నా యింటికి తిరిగి వెళ్ళెదననుకొని వచ్చి ఆ యిల్లు ఊడ్చి అమర్చియుండుట చూచి వెళ్ళి తన కంటే చెడ్డవైన మరి ఏడు అపవిత్రాత్మలను వెంటబెట్టుకొని వచ్చును. అవి అందులో ప్రవేశిస్తాయి. అప్పుడు ఆ మనిషి స్థితి మొదటి స్థితి కన్నా అధ్వాన్నంగా ఉంటుంది అన్నాడు. అంతలో ప్రజలలో నుండి

ఒక స్త్రీ నిన్ను కని పెంచిన ఆ తల్లి ధన్యురాలు అని అన్నది. ఆయన ఆమె వైపు చూస్తూ అవునుగాని దైవసందేశము విని దాన్ని పాటించే వాళ్ళు ఇంకా ధన్యులు అని అన్నాడు.

ఇంతకు ముందు గలలియలో ఆయన సేవ చేసేటప్పుడు యేసు మధ్యాహ్నం చాలా సమయం గడచిన తర్వాత కూడ ఆయన భోజనము చేయటానికి వీలు కలుగలేదు. అప్పుడు మరియమ్మ యేసు కొరకు వచ్చిన జనసమూహములతో యేసుకు మతిస్థిమితముగా లేదు మీరు వెళ్ళండి అని అన్నది. వెంటనే యేసు పేతురు ఇంటికి వెళ్ళాడు. అక్కడ జనసమూహము గుమికూడారు. అంతేకాక యేసు మీద కక్షతో యెరూషలేము నుండి శాస్త్రులు, పరిసయ్యులు కూడ ఆ ఇంటిలో కూర్చునియున్న సంగతి మరియమ్మకు తెలిసి భయపడింది. వెంటనే తన నలుగురు కుమారులు యాకోబు, యోసే, యూదా, సీమోనును వెంటబెట్టుకొని పేతురు ఇంటికి వచ్చింది. బలవంతంగా యేసును ఇంటికి తీసికొని వెళ్ళాలనుకుంది. ఈ సంగతి యేసుకు ఎవరో చెప్తే అప్పుడు కూడా దేవుని వాక్యము విని దానిని అనుసరించేవారే ఆయన వారని దేవునిని ఘనపరచాడు.









## ఎస్.యం.ఎస్. పరిచర్య

**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు ప్రియులు **ఎ.యన్.ఆర్.జక్కంగారు** ప్రతినెల రూ.1000/- అందించుచున్నారు. వారికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



North East West South వార్తలు

## ముంబైలో యూదుల ప్రార్ధనా మందిరంపై దాడి

గత నవంబర్ చివరి వారంలో నాలుగు రోజుల పాటు తీవ్రవాదులు జరిపిన భీకరమైన దాడులలో 200 మంది పౌరులు మరణించారు. సుమారు 15మంది తీవ్రవాదులు పాకిస్తాన్ నుండి సెప్టెంబర్ రెండవ వారంలో బొంబాయి వచ్చారని పేర్కొనబడింది. వీరు తాజ్ హోటల్, ఒబెరాయ్ హోటళ్ళలోను, అలాగే నారిమన్‌హౌస్‌లోని యూదుల ప్రార్ధన మందిరం 'సినగోగ్'లోను రహస్యంగా ప్రవేశించి ఆకస్మికంగా బాంబులు విసిరి, ఎ.కె.47 రైఫిళ్ళతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి అనేకమందిని పొట్టన పెట్టుకున్నారు. నారిమన్‌హౌస్‌లో రెండేళ్ళ చిన్నారి మోషే తల్లిని, తండ్రిని తీవ్రవాదులు కత్తులతో నరికి చంపారు. ఆ సమయంలో ఆ పసిబాలుడు భవనంలోని మరొక అంతస్తులో వంటమనిషి ఒడిలో ఆడుకుంటున్నాడు. యూదులైన ఆ పిల్లవాడి తల్లిదండ్రుల పేర్లు రబ్బీ గాబ్రియేల్, రివికా. మోషే తాతయ్య, అమ్మమ్మ బ్రతికి బయటపడ్డారు. వారు మనుమడిని దక్కించుకోగలిగారు. చిన్నబాబును కాపాడిన వంటమనిషి శాండ్రా శామ్యూల్, ఆ పసివాడితో కలిసి ఇశ్రాయేల్‌లో జీవించడానికి ఇశ్రాయేల్ ప్రభుత్వం అనుమతించింది. అంతేగాక యూదులకు చెందిన నారిమన్‌హౌస్‌పై జరిపిన దాడిని, ఇశ్రాయేలుపై జరిపిన దాడిగానే టెల్‌అవీవ్ ప్రభుత్వం పరిగణిస్తోంది. నారిమన్ హౌస్‌లో జరిగిన దాడుల్లో ఎనిమిదిమంది ఇశ్రాయేలీయులు మరణించారు. వీరి కుటుంబాలకు టెల్‌అవీవ్ ప్రభుత్వం పూర్తి ఆర్థిక సహాయం అందజేస్తుంది.

## బేత్లెహేము యాత్రకు నిధులు

భారత్‌లో తొలిసారిగా క్రైస్తవ పవిత్ర క్షేత్రాల సందర్శన పథకాన్ని వై.యస్. ప్రభుత్వం ప్రవేశపెట్టింది. హైదరాబాద్‌లోని జూబిలీహాల్‌లో గత నవంబర్ 24వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సభలో సి.యం. మాట్లాడుతూ, మత స్వేచ్ఛ కలిగిన మన దేశంలో అన్ని మతాల వారి విశ్వాసాలను గౌరవించాలన్న ఉద్దేశ్యంతోనే సంక్షేమ పథకాలు ప్రారంభించామన్నారు. క్రైస్తవ మైనార్టీల కోసం ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశామని, అలాగే బేత్లెహేము యాత్రతో పథకాన్ని కూడా ప్రారంభించామని ఆయన తెలిపారు. ఒక్కో యాత్రికునికి రూ.56వేలు ఖర్చు అవుతుందని, దీనిలో రూ. 20వేలు ప్రభుత్వం భరిస్తుందని, ముస్లింలు వెళ్ళే హజ్ యాత్రికులకు కూడా రూ.20వేలు రాయితీ ఇదివరకే కలదని ముఖ్యమంత్రి వివరించారు. బేత్లెహేము యాత్రికులలో వెయ్యిమందికి ఈ అవకాశం కల్పించడానికి బడ్జెట్‌లో రెండుకోట్ల రూపాయలు కల్పించామని, వచ్చే ఏడాది ఈ నిధులు మరింత పెంచుతామని చెప్పారు. ప్రస్తుతం ఎంపికైన 51 మంది లబ్దిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**మళ్ళీ వైఎస్సే ముఖ్యమంత్రి కావాలి :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న వై.యస్.రాజశేఖర్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని క్రైస్తవ మతగురువు ఆర్చిబిషప్ రెవ.జోజి ఆశీర్వదించి, దేవుని ప్రార్థించారు. క్రైస్తవులకు మరిన్ని ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని, ఈ ముఖ్యమంత్రిని ఆశీర్వదించు ప్రభువా! అని అఖిల భారత ఇండిపెండెంట్ చర్చెస్ సంఘం నాయకుడు బిషప్ థామస్, బిషప్ సుగంధర్, రెవ. విల్సన్ తదితర నాయకులు దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఎం.పి. అంజన్‌కుమార్ యాదవ్, శాసన మండలి సభ్యులు క్రిస్టెన్ లాజరస్, పి.వి. రంగారావు ప్రభృతులు వున్నారు.

APTEL/2003/10317 Postal Regd. No. SSP/ONG-02/06-08
Posting Date 1 st of Every Month at R.M.S.

## నశించిన దానిని వెదకి రక్షించుటకు
## మనుష్యకుమారుడు ఈ లోకమునకు వచ్చెను.

- యేసుక్రీస్తు ప్రభువు చెప్పెను

# HANNAKRUPA

## Devotional Monthly Magazine

### The Undenominational Church of the Lord in India

Post Box No. 51, Krupadanam Street, Cloughpet, ONGOLE- 523 001, A.P., S. India,
e-mail : hannakrupa@yahoo.com, ucli _ ucli @ yahoo.co.in

Phone : 9346261483

**Chief Editor : K. Samuel Rajendra**
**Cell: 9866716506**

Edited, Published & Owned by Dr. K. Samuel Rajendra, B.A., Krupadanam Street, Cloughpet, Ongole - 523 001 and Printed by K. Emmanuel Rajendra, B.A., B.L., Printed at Hanna Krupa Printing Press 5th Lane, Cloughpet, Ongole, Prakasam Dist., A.P.